ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888


**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888


Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -299 | పేజీలు - 8 వెల - 03/- | శుక్రవారం13 ఫిబ్రవరి 2026


# ఉద్యోగాలొస్తాయ్

## తక్కువధరకు భూములిస్తే తప్పేంటి

**యువతకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతోనే కంపెనీలకు భూముల కేటాయింపులు**

**ఇందులో లాలూచీ ఏమీ లేదు: మంత్రి లోకేశ్**

**ఆరోపణలు నిరూపించాలని వైసీపీకి సవాల్**

**మండలిలో అధికార, విపక్షాల మాటల యుద్ధం**





అమరావతి,. **ఫిబ్రవరి 12 రిపబ్లిక్ న్యూస్**
శాసన మండలిలో గురువారం అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం నడిచింది. పరిశ్రమలకు భూముల కేటాయింపులు, పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలపై సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. మంత్రులు, విపక్ష సభ్యుల సవాళు ,, ప్రతి సవాళ్లతో మండలి హోరెత్తింది. తొలుత 99 పైసలకే భూ కేటాయింపుల అంశంపై వాడీవేడీ చర్చ జరిగింది. ఎకరా 99 పైసలకే ఏ పరిశ్రమకు, ఎంతెంత భూమి కేటాయించారు? పరిశ్రమలతో ప్రభుత్వ ఒప్పందాలు ఏంటని వైసీపీ సభ్యులు మాధవరావు, కళ్యాణి, రవీంద్రబాబు ప్రశ్నించారు. మంత్రి లోకేశ్ సమాధానం చెప్తూ.. యువతకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో టీసీఎస్, కాగ్నిజెంట్, ఏఎన్ఎవీసఆర్ గ్లోబల్, రహేజా, మదర్సన్ ఇంటర్నేషనల్ కంపెనీలకే ఎకరా 99 పైసలకు భూములు కేటాయించామని, దీని వల్ల ఐటీ రంగంలో 65 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని, ప్రత్యక్షంగా, పరోక్షంగామిగతా 2లో...

# శ్రామిక జనగర్జన

## కదం తొక్కిన కార్మిక లోకం

**సార్వత్రిక సమ్మె సక్సెస్ -బీజేపీ వ్యతిరేక నినాదాలతో హోరెత్తిన ప్రదర్శన**

**నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాల్సిందే.. లేకుంటే పోరాటం ఉధృతం చేస్తాం:కార్మిక సంఘాల నేతలు**




హైదరాబాద్ **ఫిబ్రవరి 12 రిపబ్లిక్ న్యూస్**
మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ గురువారం కార్మిక సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సక్సెస్ అయింది. హైదరాబాద్‌లో జరిగిన ఆందోళనా కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్, టీయూసీఐ, ఐఎఫ్‌టీయూ, బీఆర్‌టీయూ, టీఎన్‌టీయూసీ, ఏఐయూటీయూసీ అనుబంధ సంఘాల నుంచి వేలాదిమంది కార్మికులు, రోడ్లపైకి వచ్చి మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలంటూ కదం తొక్కారు. స్థానిక ఆర్టీసీ కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైన కార్మిక, కర్షక, ప్రజా ప్రదర్శన ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్‌నగర్ చౌరస్తా మీదుగా ఇందిరా పార్కు వరకు కొనసాగింది.మిగతా 2లో...

## 114 రఫేల్ యుద్ధ విమానాలు, 6 పీ8ఐ విమానాలకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్




న్యూఢిల్లీ: ఫ్రాన్స్ నుంచి 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన కీలకమైన డిఫెన్స్ డీల్‌కు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రూ.3.25 లక్షల కోట్ల విలువైన డీల్ ఇది. ఈ డీల్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని డిఫెన్స్ కౌన్సిల్ ఆమోదం తెలిపినట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. భారత నావికా దళం కోసం 6 పీ8ఐ (గ్రా8ఐ) విమానాలను కొనుగోలు చేసే డీల్‌ను కూడా ఆమోదించినట్టు తెలిపాయి.మిగతా 2లో...

# రాజ్ కసిరెడ్డే ఆర్కిటెక్ట్!

## ఆయనకు బెయిలిచ్చే ప్రసక్తే లేదు

**ఇంకొన్నాళ్లు జైలులోనే ఉండనివ్వండి: సుప్రీం**

**రూ.3200 కోట్లు అంటే చిన్న విషయం కాదు.. ఏ7 ముప్పిడి అవినాశ్‌కు నీడలా రాజ్**

**ఆయన లొంగిపోతే బెయిలు గురించి చూద్దాం!.. సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు**

**రాజ్ కసిరెడ్డి బెయిలు పిటిషన్ డిస్మిస్**

**నిందితులైన అధికారులను అరెస్టు చేయకపోవడంపై ఆగ్రహం**




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12 రిపబ్లిక్ న్యూస్**
వేల కోట్ల మద్యం కుంభకోణం వ్యవహారంలో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయనకు బెయిలు ఇవ్వడం కుదరదని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. మద్యం స్కామ్ రూపకర్త (ఆర్కిటెక్ట్) ఆయనే అని తేల్చి చెప్పింది. మరికొంతకాలం జైలులోనే ఉండనివ్వండి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. లేనిపక్షంలో... రాజ్ కసిరెడ్డికి అత్యంత సన్నిహితుడైన ఏ7 ముప్పిడి అవినాశ్ సరెండర్ అయ్యేలా చేస్తే, అప్పుడు బెయిల్ గురించి ఆలోచిస్తామని స్పష్టం చేసింది. జగన్ హయాంలో జరిగిన వేలకోట్ల మద్యం స్కామ్‌లో రాజ్ కసిరెడ్డిదే కీలక పాత్ర అని 'సిట్' తేల్చిన సంగతి తెలిసిందే. ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు జనవరి 29న హైకోర్టు నిరాకరించింది. ఆ మరుసటి రోజునే రాజ్ కసిరెడ్డి దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై గురువారం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని మిగతా 2లో...

## అంబటికి మళ్లీ రిమాండ్

**లాటరీ కేసులో ఈ నెల 26 వరకు విధించిన గుంటూరు కోర్టు**



# నేడు కౌంటింగ్

**ఉదయం 8 గంటల నుంచిమున్సిపోల్స్ ఓట్ల లెక్కింపు**

**రాష్ట్రవ్యాప్తంగా 123 కేంద్రాల ఏర్పాటు -రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడి**




హైదరాబాద్ **ఫిబ్రవరి 12 రిపబ్లిక్ న్యూస్**
రాష్ట్రవ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాల్టీల్లోని 2,996 వార్డుల ఓట్ల లెక్కింపుకు ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం కానున్న లెక్కింపు కోసం 123 కేంద్రాలను ఏర్పాటు చేశారు. దాదాపు 10 వేల మంది సిబ్బంది లెక్కింపులో పాల్గొంటారు. మున్సిపాల్టీ, కార్పొరేషన్లలోని వార్డుల సంఖ్య ఆధారంగా 15 నుంచి 35 వరకు టేబుళ్లను ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్‌పై జరుగుతున్న లెక్కింపు ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారామిగతా 2లో...

## తెలంగాణ పంచాయతీలకు రూ.387 కోట్లు

**వారం క్రితం తొలి విడతలో రూ.259.63 కోట్లు విడుదల**

**రెండు విడతల్లో కలిపి రూ.646.46 కోట్ల నిధులు విడుదల**

**పెండింగ్‌లో ఉన్న మరో రూ.2,400 కోట్ల నిధులు**



# నా గొంతు నొక్కేందుకే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు

**అసెంబ్లీలో మాట్లాడే చాన్స్ లేనందునే మీడియాతో మాట్లాడుతున్నా: జగన్**

**'కల్తీ నెయ్యి'తో వైసీపీకి సంబంధం లేదంటూ అవే అబద్ధాలు**

**అమరావతి, ఫిబ్రవరి 12 రిపబ్లిక్ న్యూస్**
అసెంబ్లీలో తన గొంతు నొక్కేందుకే ప్రధాన ప్రతిపక్షనేత హోదా ఇవ్వడంలేదని వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. సభలో ఏకైక ప్రతిపక్ష పార్టీ వైసీపీ అయినా ప్రభుత్వం గుర్తించడంలేదన్నారు. గురువారం తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైసీపీఎల్పీ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో సీఎం చంద్రబాబుతో సమానంగా మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశపూర్వకంగా తనకు హోదా ఇవ్వడం లేదని అన్నారు. బడ్జెట్‌పై అసెంబ్లీ సమావేశాల్లో ప్రజాగొంతుకై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకూడదనేమిగతా 2లో...



# రాజ్ కసిరెడ్డే ఆర్కిటెక్ట్!

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. "రాజ్ కసిరెడ్డి కేవలం ఐటీ సలహాదారు కాదు. ఈ మొత్తం స్కామ్‌కు ఆయనే ఆర్కిటెక్ట్. ఈ కేసులో నిందితుడైన ఏ7కు రాజ్ కసిరెడ్డి నీడలా వ్యవహరించారు. రూ.3,200 కోట్లు చిన్న మొత్తం కాదు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు ఉన్నప్పుడు బెయిల్ ఇచ్చే ప్రసక్తే లేదు" అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. రాజ్ కసిరెడ్డికి అత్యంత సన్నిహితుడైన ఏ7ను లొంగిపోయేలా చేస్తే... అప్పుడు బెయిల్ గురించి ఆలోచిస్తామని తెలిపారు.

రాజ్ కసిరెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది రంజిత్ కుమార్ వాదనలు వినిపిస్తూ.. "విచారణ సంస్థల తీరులో వివక్ష కనిపిస్తోంది. ఈ కేసులో ఇప్పటికే 10 మందికి బెయిల్ వచ్చింది. కానీ రాజ్ కసిరెడ్డి విషయంలోనే కఠినంగా వ్యవహరిస్తున్నారు. నిజమైన కుట్రదారులుగా భావిస్తున్న ఉన్నతాధికారులు ఏ2, ఏ3, ఏ5లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? విజయ సాయిరెడ్డి వంటి వారు బయట తిరుగుతుంటే, రాజ్ కసిరెడ్డిని మాత్రం జైలులోనే ఉంచుతున్నారు" అని తెలిపారు.

దీనిపై ధర్మాసనం స్పందిస్తూ... ఇతర నిందితులను అరెస్టు చేయకపోవడమంటే, రాజ్ కసిరెడ్డిని బెయిలుపై విడుదల చేయాలని కాదని తెలిపింది. అదే సమయంలో... ఈ కేసులో నిందితులైన అధికారులను అరెస్టు చేయకపోవడంపై తీవ్రంగా స్పందించింది. ఈ కుంభకోణంలో అధికారుల ప్రమేయం స్పష్టంగా కనిపిస్తున్నా, వారిని అరెస్టు చేయకపోవడం దురదృష్టకరమని పేర్కొంది. "పెద్ద పెద్ద బ్యూరోక్రాట్లు, నిర్ణయాలు తీసుకునే శక్తి ఉన్నవారు ఈ అక్రమాల్లో భాగస్వాములుగా ఉన్నప్పటికీ... బయట స్వేచ్ఛగా తిరగడం ఆశ్చర్యం కలిగిస్తోంది" అని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. కొందరు నిందితులు ప్రభుత్వంలోనే కీలక పదవుల్లో కొనసాగుతుండటంపై కోర్టు విస్మయం వ్యక్తం చేసింది. అధికారులు పరారీలో లేకపోయినా, వారిని ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించింది. "బ్యూరోక్రాట్లకు ప్రత్యేకమైన వెసులుబాట్లు (పివిలేజ్) ఉన్నాయా? వారి ప్రమేయం లేకుండా ఇంత పెద్ద కుంభకోణం ఎలా సాధ్యం?" అని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. కీలక పదవిలో ఉన్న (రాజ్ కసిరెడ్డి) వ్యక్తులకు అధికారులు ఏదో ఒకలా సహాయం చేస్తారని వ్యాఖ్యానించింది. ఈ సమయంలో రాజ్ కసిరెడ్డి తరఫు న్యాయవాది రంజిత్ కుమార్ తన వాదనలు వినిపిస్తూ... "స్కామ్‌లో బ్యూరోక్రాట్లకూ సమాన బాధ్యత ఉన్నప్పుడు... అందరికీ సమాన న్యాయం అందాలి కదా? రాజ్ కసిరెడ్డి మాత్రమే జైలులో ఉండడం ఎంతవరకు సమంజసం" అని ప్రశ్నించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ కలుగజేసుకుని... " బ్యూరోక్రాట్ల ప్రమేయం ఉంటే వారిని కూడా అరెస్టు చేయమని అర్థం. అంతేతప్ప.. రాజ్ కసిరెడ్డిని విడుదల చేయాలని కాదు" అని తెలిపారు. తన క్లయింట్ కేవలం 'ఐటీ అడ్వైజర్' మాత్రమేనని, ఇప్పటికే 298 రోజులుగా జైల్లో ఉన్నారని రంజిత్ కుమార్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సీజేఐ తీవ్రంగా స్పందించారు. 'ఆయన కేవలం అడ్వైజర్ కాదు. మొత్తం స్కామ్‌కు ఆర్కిటెక్ట్' అని తెలిపారు. సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చేందుకు ససేమిరా అనడంతో.. తమ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి ఇవ్వాలని రంజిత్ కుమార్ అభ్యర్థించారు. ఆ విన్నపాన్ని పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం... 'డిస్?మ్సడ్ యాజ్ విత్ డ్రా'గా పేర్కొంటూ పిటిషన్‌పై విచారణను ముగించింది.

# ఉద్యోగాలొస్తాయ్

(మొదటి పేజీ తరువాయి)

4-5 లక్షల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. విశ్వసనీయత ఉన్న కంపెనీలకే భూములిచ్చామని, ఇందులో లాలూచీ ఏమీ లేదని స్పష్టం చేశారు. 'నన్ను విమర్శించాలనుకుంటే విమర్శించండి.. కప్పు కాఫీ, టీ తప్ప ఆయా కంపెనీల నుంచి నేనేమైనా తీసుకుంటే నిరూపించండి. విశ్వసనీయత లేని కంపెనీలకు తక్కువ ధరకు భూములిచ్చామని నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం' అని సవాల్ చేశారు.

పక్క రాష్ట్రాలతో పోటీ పడాల్సిన అవసరం ఉంది కాబట్టే.. తక్కువ ధరకు భూములిచ్చామని లోకేశ్ స్పష్టం చేశారు. ఏపీఐఐసీని కాదని రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములెందుకు ఇస్తున్నారని విపక్ష నేత బొత్స ప్రశ్నించగా, టాటా నానో ఫ్యాక్టరీని బెంగాల్‌లో తరిమేయడంతో నాటి గుజరాత్ సీఎంగా ఉన్న మోదీ 99 పైసలకే భూమి ఇస్తామని తమ రాష్ట్రానికి తీసుకెళ్లారని, దీంతో అక్కడ ఎకో సిస్టమ్ ఏర్పడిందన్నారు. ఇప్పుడు విశాఖనూ ఐటీ కేంద్రంగా మారుస్తున్నామన్నారు. భూ కేటాయింపుపై వైసీపీ పిల్ వేయించగా, కోర్టు మొట్టికాయలు వేసిన విషయాన్ని లోకేశ్ గుర్తుచేశారు.

మంత్రి అచ్చెన్నాయుడు కల్పించుకొని.. మంచి కంపెనీలకే తక్కువ ధరకు భూములిస్తున్నామని, తమ కుటుంబసభ్యులకు ఇవ్వట్లేదని వ్యాఖ్యానించారు. భూకేటాయింపులపై వాదోపవాదాల నేపథ్యంలో వైసీపీ సభ్యులు మండలి నుంచి వాకౌట్ చేశారు. మంత్రి లోకేశ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. వైసీపీ సభ్యులు ఎందుకు వాకౌట్ చేశారో అర్థం కావడం లేదన్నారు. 'బొత్సకు ఇదో ఫ్యాషన్. ఆ తలుపు నుంచి వస్తారు. ఈ తలుపు నుంచి వెళ్తారు' అని అన్నారు. మా ప్రభుత్వ లక్ష్యం కోసం ఎక్కడా లాలూచీ పడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కియ పరిశ్రమ రాకతో ఆ ప్రాంతం మారిందన్నారు. క్లస్టర్ విధానంతో ముందుకు వెళు_న్నామని, ముందుకొచ్చిన ప్రతి పరిశ్రమ గ్రౌండింగ్ చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు.

పైసలకే భూమి ఇస్తారా? అని వైసీపీ సభ్యులు ప్రశ్నించారు. దీనిపై లోకేష్ దీటుగా స్పందించారు. 5 కంపెనీలకే భూములు ఇచ్చామని, ఆరో కంపెనీ పేరు ప్రస్తావిస్తున్నందున, ఆధారాలు చూపాలని సవాల్ చేశారు. ఉర్సా కంపెనీకి భూమి కేటాయించలేదని స్పష్టం చేశారు. అయినా వైసీపీ సభ్యులు కేకలు పెడుతుండటంతో.. 'లెక్కల్లోకి వెళ్తే.. 151 కాస్తా.. 11 అయ్యాయి. దీనిపైనా చర్చిద్దామా?' అని అన్నారు. ఏపీకి పరిశ్రమలు రాకూడదని, పరిశ్రమల్ని తరిమేయాలని వైసీపీ లక్ష్యంగా పెట్టుకుందని మండిపడ్డారు.

కూటమి ప్రభుత్వం భారీగా పింఛన్లు తొలగించిందని, కొత్త పింఛన్లు ఇవ్వలేదని వైసీపీ ఎమ్మెల్సీలు ఆరోపించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ హయాంలో 10 లక్షల పింఛన్లు తొలగించారని, అనర్హులకు అక్రమంగా పింఛన్లు ఇచ్చారని విమర్శించారు. తమ 20 నెలల పాలనలో ఎవరి పింఛనూ తీసేయలేదని స్పష్టం చేశారు. దివ్యాంగుల సర్టిఫికెట్ల రీవెరికేషన్ చేసి, పింఛన్ కొనసాగిస్తున్నామన్నారు. కొత్తగా 2.50 లక్షల స్పౌజ్ పింఛన్లు ఇచ్చామన్నారు. 2019-24 మధ్య పింఛన్లకు రూ.91 వేల కోట్లు ఖర్చు చేయగా, తమ ప్రభుత్వం 20 నెలల్లో రూ.55 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు.మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ.. గతంలో టీడీపీ ప్రభుత్వం 54.10 లక్షల పింఛన్లు ఇస్తే, వైసీపీ ప్రభుత్వం పార్టీ ముద్ర వేసి, లక్షల పింఛన్లు నిలిపివేసిందన్నారు.

## బొత్స వర్సెస్ మంత్రి పార్థసారథి

'తల్లికి వందనం' కింద ఎంత మంది పిల్లలున్నా ఏటా ఒకొక్కరికి రూ.15 వేలు వేస్తామని మోసం చేశారని, 15 శాతం మందికి రూ.7-8 వేలు మించి పడలేదని బొత్స ఆరోపించారు. నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని మంత్రి పార్థసారథి సవాల్ చేశారు. 48 లక్షల మందికి 'అన్నదాత సుఖీభవ' లబ్ధి చేకూరితే.. ఏ రైతుకూ రూ.20 వేలు పడలేదనడం సరికాదన్నారు. సాంకేతిక కారణంతో ఎక్కడో కొద్ది మందికి అలా జరిగి ఉండొచ్చని, అలాంటి వారి వివరాలు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వంలో 'అమ్మ ఒడి'ని ఇద్దరికీ ఇస్తామని మాట తప్పారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలుంటే అంత మందికి రూ.15 వేలు, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు ఇస్తున్నామని చెప్పారు. మరోవైపు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరు మాత్రమే మార్చినట్లు వైసీపీ సభ్యులు తప్పుగా చెప్తున్నారని, యాక్ట్‌ను పూర్తిగా రద్దు చేశామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.

**ఉయ్యాలవాడ, బుడ్డాను గౌరవించేలా: దుర్గేశ్**

ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డి స్మారక మ్యూజియాల ఏర్పాటుపై టీడీపీ సభ్యులు రాంగోపాల్‌రెడ్డి, బీటీ నాయుడు, బీద రవిచంద్ర వేసిన ప్రశ్నకు పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ సమాధానం చెప్పారు. స్వాతంత్ర్య సమరంలో వీరోచితంగా పోరాడిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, కరువు సమయంలో పేద ప్రజలకు యావదాస్తి దానం చేసిన బుడ్డా వెంగళరెడ్డి పేరిట స్మారకాల ఏర్పాటుపై పరిశీలిస్తామని చెప్పారు. వారిద్దరి జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు.

**ప్రభుత్వం సరైన సమాధానం చెప్పలేదు: బొత్స**

అసెంబ్లీ బయట బొత్స మీడియాతో మాట్లాడుతూ.. 99 పైసలకు ఇష్టారాజ్యంగా భూములు ఇవ్వడంపై ప్రశ్నించామని, ప్రభుత్వం సరైన సమాధానం చెప్పలేదన్నారు. అందుకే వాకౌట్ చేశామని పేర్కొన్నారు. స్వయానా సీఎం కుటుంబసభ్యులు రూ.5 వేల కోట్ల విలువైన భూములు సొంతం చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

# శ్రామిక జనగర్జన

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం అక్కడ జరిగిన సభలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడగు భాస్కర్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు, ఐఎన్‌టీయూసీ నాయకులు చంద్రశేఖర్, హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రెబ్బరామారావు, టీయూసీఐ ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎల్ పద్మ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, బీఆర్‌టీయూ కార్యదర్శి మారయ్య, ఏఐయూటీయూసీ నాయకులు భరత్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ, ఏఐకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, అఖిల భారత ఐక్య రైతు సంఘం కార్యదర్శి ప్రభాకర్, సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ జక్కుల వెంకటయ్య, ఐద్వా ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి తదితరులు మాట్లాడారు.



కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్పొరేట్లు. అదానీ, అంబానీలతో పాటు మతోన్మాదుల ప్రయోజనాలకోసం కార్మికులు, కర్షకులపై యుద్ధం ప్రకటించిందని నాయకులు చెప్పారు. కార్మికుల ప్రయోజనాల కోసమే నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చినట్టు పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ కోడ్‌లతో కార్మిక హక్కులను పారిశ్రామిక యజమానుల కోసం పణంగా పెట్టారని విమర్శించారు. ఇప్పటికే కార్మికులకు కనీస వేతనం అమలు కావటం లేదనీ, దీంతో వారి జీవనం దుర్భరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఉన్న హక్కులను ఊడపెరికితే..ఇక కార్మికుడి బతుకు పెనం నుంచి పోయిలో పడిన చందంగా మారక తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులకు బీజేపీ ప్రభుత్వం సమాధి కడుతుంటే, బీఎంఎస్ దానికి అనుగుణంగా వ్యవహరిస్తున్నదని ఎద్దేవా చేశారు.

సార్వత్రిక సమ్మె కార్మికుల జీతాల కోసమో, సంక్షేమం కోసమో కాదనీ, దేశ ప్రయోజనాల కోసం జరుగుతున్నదని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె సక్సెస్ అయిందనీ, అన్ని వర్గాల కార్మికులు సమ్మెలో పాల్గొన్నారని తెలిపారు. ఎక్కడికక్కడ తమ నిరసనను తెలిపారన్నారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయబోమంటూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో చర్చించకుండానే కార్మిక చట్టాలను రద్దు చేయటమేంటని ప్రశ్నించారు. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసేంత వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. రైతు సంఘాలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని మరో సారి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నా గొంతు నొక్కేందుకే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీని ప్రతిపక్షంగా గుర్తించలేదని ఆరోపించారు. అసెంబ్లీలో వైసీపీకి బలం తక్కువని, పార్టీ గొంతు వినపడకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉందని తెలిపారు. శాసనసభలో గొంతెత్తి మాట్లాడే అవకాశం లేనందునే మీడియాతో బయట మాట్లాడుతున్నామని అన్నారు. శాసనమండలిలో బలం ఉన్నందున అక్కడ ప్రజా సమస్యలపై గట్టిగా పోరాడుదామని, ఎమ్మెల్సీలు సభలో గట్టిగా మాట్లాడాలని సూచించారు. కల్తీ నెయ్యి సరఫరాతో వైసీపీకి ఏమాత్రం సంబంధం లేదని, తమ ప్రభుత్వ హయాంలో జరగలేదని, సీబీఐ చార్జిషీట్‌లోనూ ఇదే ఉందన్నారు. సీబీఐ చార్జిషీట్‌కు చంద్రబాబు సమాధానం చెప్పాలని, రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై ప్రశ్నించడాన్ని చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారని ఆరోపించారు. అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఇళ్లపై దాడులు, విడదల రజని, బొల్లా బ్రహ్మనాయుడు, భూమన కరుణాకర రెడ్డిపై దాడులు చేశారన్నారు. కాకాణి గోవర్ధనరెడ్డిపై అక్రమ కేసులు పెట్టారన్నారు. ఇవన్నీ చంద్రబాబు చేయించినవేనని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం స్కామ్‌ల మయమన్నారు.

# అంబటికి మళ్లీ రిమాండ్

## లాటరీ కేసులో ఈ నెల 26 వరకు విధించిన గుంటూరు కోర్టు

**గుంటూరు, ఫిబ్రవరి 12 రిపబ్లిక్ న్యూస్**

సంక్రాంతి లాటరీ పేరిట మోసగించిన కేసులో మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు అంబటి రాంబాబుకు ఈ నెల 26 వరకు గుంటూరులోని ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు రిమాండ్ విధించింది. దీంతో ఆయనను తిరిగి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ముఖ్యమంత్రిపై బూతులు మాట్లాడిన కేసులో, పోలీస్ అధికారితో దురుసుగా ప్రవర్తించిన కేసులో ఆయన ఇప్పటికే జైలులో ఉన్నారు. 2023 జనవరిలో, అప్పటి వైసీపీ ప్రభుత్వం హయాంలో సత్తెనపల్లిలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా చట్ట విరుద్ధంగా, నిషేధిత లాటరీ నిర్వహించారంటూ అంబటి రాంబాబుపై జనసేన జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది గాదె వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో సత్తెనపల్లి టౌన్ పోలీసులు పీటీ వారంట్‌పై గురువారం అంబటిని రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి గుంటూరు కోర్టుకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జడ్జి కుముదిని ఎదుట ఇరుపక్షాల న్యాయవాదులు వాదనలు వినిపించారు. అంబటి తరఫున మాజీ ఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. రాంబాబుపై రాజకీయ ప్రేరేపితమైన కుట్రలో భాగంగానే పాత కేసును ఇప్పుడు తెరపైకి తెచ్చారని, మిగిలిన కేసుల్లో బెయిల్ రావడంతో కావాలనే హడావుడిగా అదనపు సెక్షన్లు జోడించారని ఆరోపించారు. అందువల్ల పీటీ వారంట్‌ను డిస్మిస్ చేయాలని వాదించారు. ప్రాసిక్యూషన్ తరఫున పీపీలు విజయలక్ష్మి, జగదీశ్ వాదనలు వినిపించారు. టీడీపీ లీగల్ సెల్ న్యాయవాది శ్రీరామ్ రాజీవ్ ఆనంద్ వారికి సహకరించారు. "2023లో వైసీపీ ప్రభుత్వ హయాంలోనే కోర్టు ఆదేశాల మేరకు అంబటి రాంబాబుపై క్రిమినల్ కేసు నమోదయింది. ఆ కేసులో 2025లో 14 మంది సాక్షులను విచారించాం" అని తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు అంబటి రాంబాబు చేసిన నేరానికి సంబంధించిన ఆధారాలను వారు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. వార్డు వలంటీర్లు, సచివాలయ సిబ్బంది బలవంతంగా పెన్షనర్లకు, ప్రజలకు లాటరీ టికెట్లు విక్రయించిన వీడియోలను జడ్జికి అందించారు. అంతేగాక అంబటి స్వయంగా లక్కీ డిప్ తీసిన వీడియోను కూడా పెన్ డ్రైవ్‌లో అందజేశారు. వాటిని పరిశీలించిన జడ్జి కుముదిని ఈ నెల 26 వరకు అంబటికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. కాగా, అంబటిని ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు.

# నేడు కౌంటింగ్

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి మానిటరింగ్ చేయనున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. పోటీలో ఉన్న రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను తెరుస్తారు. ఆ తర్వాత అభ్యర్థుల వారీగా 25 చొప్పున బెండల్స్ కడతారు. అనంతరం వాటిని లెక్కిస్తారు. తొలి ఫలితం మధ్యాహ్నం 12 గంటల వరకు వస్తుందని భావిస్తున్నారు.

తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నికకు గురువారం రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఫిబ్రవరి 16న సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం అదే రోజు ఎన్నిక నిర్వహిస్తామని పేర్కొంది. ఏదైనా కారణం చేత ఎన్నిక వీలు కాకుంటే మరుసటి రోజు ఫిబ్రవరి 17న నిర్వహించనున్నామని తెలిపింది. నేరుగా ఎన్నికైన సభ్యులతో పాటు ఎక్స్ అఫిషియో మెంబర్లైన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎన్నుకోనున్నారని పేర్కొంది. ఎన్నిక జరిగే ప్రాంతంలో వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ, వాల్ క్లాక్, పార్టీల వారీగా సీట్ల ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ శాఖను ఆదేశించింది.

# 114 రఫేల్ యుద్ధ విమానాలు, 6 పీ8ఐ విమానాలకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు డీల్‌తో భారత వాయుసేన పోరాట సామర్థ్యం మరింత పెరుగుతుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఈనెల ద్వితీయార్థంలో భారత్ పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగానే డిఫెన్స్ డీల్‌పై సంతకాలు జరిగే అవకాశాలున్నాయి. డీల్ ప్రకారం 18 రఫేల్ జట్లను 'ఫ్లై-అవే కండిషన్'లో నేరుగా తీసుకువస్తారు. తక్కిన 96 విమానాలు ఇండియాలో అసెంబుల్ చేస్తారు. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా స్థానికంగా తయారీ, అసెంబెల్ కోసం రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్, భారత్‌లోని ప్రైవేటు రంగ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంటారు. భారత వాయుసేన వద్ద ప్రస్తుతం 36 రఫేల్ యుద్ధవిమానాలు ఉన్నాయి.

## తెలంగాణ పంచాయతీలకు రూ.387 కోట్లు

**. ఫిబ్రవరి 12 రిపబ్లిక్ న్యూస్**

తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం రూ.387 కోట్ల నిధులు విడుదల చేసింది. వారం రోజుల క్రితం తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదల చేసింది. తాజాగా మరోసారి విడుదల చేయడంతో రెండు విడతల్లో కలిపి రూ.646.46 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినట్టయింది.ఈ నిధులతో, గ్రామపంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న పనులకు, మౌలిక సదుపాయాల కల్పనకు ఊతం లభించనుంది. కేంద్రం నుంచి గ్రామ పంచాయతీలకు మరో రూ.2,400 కోట్ల నిధులు రావాల్సి ఉంది. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడకుండా ఉండటానికి పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మంత్రి సీతక్క కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుంచి విడతలుగా నిధులు వస్తున్నాయి.

## సభా హక్కుల తీర్మానం చేసినా వెనక్కి తగ్గను..



న్యూఢిల్లీ: లోక్‌సభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా తాను మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉంటానని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. తనపై సభా హక్కుల తీర్మానం పెట్టినా వెనుకంజ వేసేది లేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు గురువారం నాడు ఒక వీడియోను ఆయన విడుదల చేశారు. తాను నిజమే చెప్పానని, చెబుతూనే ఉంటానని రాహుల్ పేర్కొన్నారు.అమెరికాతో వాణిజ్య ఒప్పందం గురించి రాహుల్ గాంధీ లోక్‌సభలో బుధవారం నాడు జరిగిన బడ్జెట్ చర్చలో తీవ్ర విమర్శలు చేశారు. 'అమెరికాతో ట్రేడ్ డీల్‌లో ఎలాంటి లాజిక్ లేదు. భారత్ ఎలాంటి దామాషా ప్రయోజనాలు పొందకుండానే సాగిలపడింది. ఇరాన్ నుంచో, రష్యా నుంచో, మరో చోట నుంచో చమురు కొనుగోలు చేయాలని అమెరికా ఎలా నిర్ణయిస్తుంది? మీరు భరతమాతను అమ్మేశారు. మీరు సిగ్గుపడాలి. అమెరికా ఒత్తిడితో మోదీ వణికిపోయారు. దేశాన్ని అమ్మేశారు. భారతదేశ ఇంధన భద్రతను అమెరికాకు అప్పగించారు. రైతుల ప్రయోజనాల విషయంలో

# శ్రీశైలంవెళ్లే భక్తులకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరము ఏర్పాటు







**పాములపాడు,రిపబ్లిక్ న్యూస్:- (ఫిబ్రవరి :12)** పాములపాడు మండలం లో గ్రామీణ వైద్యుల సౌకారంతో పాములపాడు మండలం రెడ్ క్రాస్ సభ్యులందరూ నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ వారి సహకారంతో మహాశివరాత్రి శ్రీశైలం వెళ్లే పాదయాత్రలకు వివిధ రకాల రోగాలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది అలాగే, మజ్జిగ త్రాగునీరు పంపిణీ చేయడం జరిగింది. ఇలాగే ప్రతి సంవత్సరం మహాశివరాత్రికి మరియు ఉగాది కి కూడా మా జిల్లా నుంచి శ్రీశైలంకి పాదయాత్రగా వెళ్లే భక్తులకు రెడ్ క్రాస్ నాయకులు సహకారంతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇలాగే మంచి మంచి సేవా కార్యక్రమాలు చేస్తామని నంద్యాల జిల్లా కార్యదర్శి. +,మణిరాజు , పాములపాడు మండలం అధ్యక్షులు ఎం రాజు, ట్రెజరర్, లక్ష్మీనారాయణ, వివిధ గ్రామాల వైద్యులు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, ఇసుకల, మబ్బులు ,బానుకచెర్ల ,కే నాగరాజు , బాను కచర్ల ఆయాజ్ ,పాములపాడు శివ, రుద్రవరం షాకీర్ ,లింగాల రఫిక్ అహ్మద్, పాములవాడు విజయ్ పాల్గొన్నారు

# చిప్పగిరి వైన్ షాప్ కు టెండర్ ప్రకటన

**చిప్పగిరి, ఫిబ్రవరి, 12, (రిపబ్లిక్ న్యూస్)**రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చిప్పగిరిలోని ~4 వైన్ షాప్ లైసెన్స్ కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్టు ఆలూరు ఎక్సైజ్ సీఐ లలిత గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 21వ తేదీ వరకు టెండర్ లో పాల్గొనవచ్చు అని తెలిపారు. టెండర్ లో పాల్గొనాలనుకున్నవారు అప్లికేషన్ ఫీజ్ 2 లక్షలు రూపాయలు డిపాజిట్ చేయవలసి ఉంటుందని ఇవి రిఫండ్ చేయబడవని తెలిపారు. టెండర్ల సమయం ముగిసిన తర్వాత ఈనెల 23వ తేదీ సాయంత్రం 5 గంటలకు టెండర్ తీయబడుతుందని, కనుక ఉత్సాహవంతులు ఈ టెండర్ నోటిఫికేషన్లో పాల్గొని ~4 షాపును దక్కించుకోగలరని తెలిపారు.

# విజయవంతమైన ఆయుర్వేద వైద్య శిబిరం శిరిగిరి వెంకప్ప పంచకర్మ వైద్యశాల ఆధ్వర్యంలో




**నంద్యాల ఫిబ్రవరి 12 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల శిరిగిరి వెంకప్ప పంచకర్మ వైద్యశాల ఆధ్వర్యంలో , నంద్యాల లయన్స్ క్లబ్ సహకారంతో గురువారం నిర్వహించిన ఉచిత ఆయుర్వేద చర్మవ్యాధుల చికిత్స మరియు ఎముకల సాంద్రత పరీక్షా శిబిరం విజయవంతమైంది.సీనియర్ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ యశోదర ధన్వంతరి చిత్రపటానికి పూలమాల వేయగా, విజయవాడ ఆయుర్వేద కళాశాల రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మనాభరెడ్డి రిబ్బన్ కత్తిరించి శిబిరాన్ని ప్రారంభించారు. శిరిగిరి రమేష్ నిర్వహణలో జరిగిన ఈ శిబిరంలో డాక్టర్ పద్మనాభరెడ్డి, డాక్టర్ శ్రావణ సంధ్య పాల్గొని 200 మంది రోగులను పరీక్షించి, లక్ష రూపాయలు విలువగల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, డిప్యూటీ డెమో పామన్న, పురపాలక సానిటరీ సూపర్ వైజర్ మురళీధర్ పాల్గొన్నారు.

# నంద్యాల పురోగతికి బాటలు

## : రూ.102 కోట్లతో భారీ బడ్జెట్‌కు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

### అభివృద్ధి పనుల్లో పారదర్శకత, వేగవంతమైన పనులు

### మంత్రి ఫరూక్ కు ప్రత్యేక అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు, పట్టణ ప్రజలు, పురప్రముఖులు

**నంద్యాల, ఫిబ్రవరి 12, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణ అభివృద్ధి చరిత్రలో ఒక నూతన అధ్యాయం మొదలైందని. మున్సిపాలిటీ ఏర్పడిన 126 ఏళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, పట్టణ సర్వతోముఖాభివృద్ధి కోసం మున్సిపల్ కౌన్సిల్ రూ. 102 కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆమోదించిందని. ఇంతటి భారీ కేటాయింపులపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రత్యేక చొరవ**
రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ నంద్యాల పట్టణ రూపురేఖలు మార్చాలనే సంకల్పంతో తీసుకున్న చొరవ ఈ బడ్జెట్‌కు కీలకంగా మారిందని. వారి కృషి




ఫలితంగానే ప్రభుత్వం నుంచి రూ.100 కోట్ల ప్రత్యేక గ్రాంట్ మంజూరు అయిందని ఈ నిధులతో పట్టణంలో మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పడుతున్నాయన్నారు. ఈ బడ్జెట్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన టౌన్ ప్లానింగ్, రెవెన్యూ విభాగాల అధికారుల పనితీరును కౌన్సిల్ ప్రత్యేకంగా అభినందించిందని నిధుల సమీకరణ, ప్రణాళికాబద్ధమైన కేటాయింపుల ద్వారా నంద్యాలను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని నేతలు పేర్కొన్నారు. నంద్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి ఫరూక్‌కి నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులు, నంద్యాల పట్టణ ప్రజలు , పురప్రముఖులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీశైల దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో టెలికాం సేవలపై సమీక్ష

### భక్తులకు నిరంతర ఫోన్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 12 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, కమ్యూనికేషన్ సేవలు అంతరాయం లేకుండా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సెల్ ఫోన్ టవర్ సంస్థల ప్రతినిధులను సూచించారు. గురువారం శ్రీశైల దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ గారితో కలిసి బిఎస్ఎన్ఎల్ అధికారులు, వివిధ సెల్ ఫోన్ టవర్ సంస్థల ప్రతినిధులు, ఫైబర్ నెట్ అధికారులతోసమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రెండు, మూడు రోజుల్లో సుమారు మూడు లక్షల మంది భక్తులు శ్రీశైలానికి రానున్న నేపథ్యంలో, ఫోన్ కాల్స్ మరియు ఇంటర్నెట్ వినియోగం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని... భక్తులకు ఎటువంటి సిగ్నల్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రద్దీ



ప్రాంతాలు, క్యూలైన్లు, దేవస్థానం పరిసరాలు, ఆర్టీసీ బస్టాండ్, పార్కింగ్ ప్రదేశాలు, నడకదారి మార్గాలలో సిగ్నల్ ఫ్రీక్వెన్సీని పెంచి అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. తాత్కాలిక మొబైల్ టవర్లు (మొబైల్ బూస్టర్ యూనిట్లు) ఏర్పాటు చేయడం, ప్రస్తుత టవర్ల సామర్థ్యాన్ని పెంపొందించడం, ఫైబర్ నెట్ కనెక్షన్లను సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి కాల్ డ్రాప్స్, నెట్‌వర్క్ జామ్ సమస్యలు లేకుండా 24 గంటల మానిటరింగ్ వ్యవస్థను అమలు చేయాలని సూచించారు. భక్తుల సౌకర్యం దృష్ట్యా సేవలలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, ఏ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించే విధంగా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని టెలికాం సంస్థల ప్రతినిధులకు కలెక్టర్ స్పష్టం చేసారు.
జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ గారు మాట్లాడుతూ, అత్యవసర సేవలు, పోలీస్ కంట్రోల్ రూమ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యల సమన్వయం కోసం నిరంతర కమ్యూనికేషన్ అత్యంత కీలకమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు కమ్యూనికేషన్ వ్యవస్థ బలోపేతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో దేవస్థానం అధికారులు, టెలికాం విభాగ సిబ్బంది, ఫైబర్ నెట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పాతాళగంగ స్నాన ఘట్టాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పరిశీలన

**నంద్యాల, బ్యూరో ఫిబ్రవరి 12 ప్రజా రిపబ్లిక్ న్యూస్**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తుల సౌకర్యార్థం పాతాళగంగ వద్ద ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాలను గురువారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమగ్రంగా ఆరా తీశారు. స్నాన ఘట్టాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరుగుతోందా లేదా, టాయిలెట్లు పరిశుభ్రంగా ఉన్నాయా, రన్నింగ్ వాటర్ అందుబాటులో ఉందా అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. దుస్తులు మార్చుకునే గదులు శుభ్రంగా ఉంచుతున్నారా ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారా అనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నియమించిన గజ ఈతగాళ్లు (లైఫ్ గార్డులు) ఎంతమంది ఉన్నారు, వారు విధుల్లో నిరంతరం అందుబాటులో





ఉన్నారా అనే విషయంపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం అవసరమైన భద్రతా ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రమైన వాతావరణంలో సురక్షితంగా స్నానాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం విధుల్లో ఉండి పరిశుభ్రతను కాపాడాలని, తాగునీటి సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. భక్తుల రద్దీ పెరుగుతున్నదృష్ట్యాసమన్వయంతోపనిచేసి, అన్ని మౌలిక సదుపాయాలను పర్యవేక్షిస్తూ ఉండాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు.

# భక్తులందరికీ ప్రశాంత మల్లన్న దర్శనం

### భక్తుల రద్దీకి తగ్గట్లు సమగ్ర సదుపాయాలు
### ఫిబ్రవరి 13 నుండి16 తేదీల్లో టోల్‌గేట్ రుసుము మినహాయింపు
### 24 గంటల ప్రయాణ రాకపోకలకు అనుమతి
### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 12 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి, భక్తులు ప్రశాంతంగా స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. గురువారం దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నాటి నుండి ఇప్పటివరకు 2,59,050 మంది భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకున్నారని తెలిపారు. నిన్న ఒక్కరోజే 69 వేల మంది భక్తులు దర్శనం చేసుకోగా, బుధవారం రాత్రి శివస్వాములు అధిక సంఖ్యలో దర్శనానికి హాజరయ్యారని చెప్పారు. నడకదారిన కైలాస మార్గం ద్వారా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారని వివరించారు. రానున్న రెండు రోజుల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున అదనపు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలను నిరంతరం పర్యవేక్షిస్తూ




అవసరమైన సూచనలు జారీ చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. పాతాళగంగ వద్ద పుణ్యస్నానాల కోసం వచ్చే భక్తులకు స్నాన ఘట్టాల వద్ద సమగ్ర సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 75 వేల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడించారు. దుస్తులు మార్చుకునే గదులు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, పారిశుధ్య చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీటి సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రవాణా సౌకర్యాల విషయమై ప్రతి ఐదు నిమిషాలకు ఒకసారి నంద్యాల - శ్రీశైలం మార్గంలో బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున ఏపీఎస్ఆర్టీసీ తరఫున 1,800 బస్సులు, తెలంగాణ రాష్ట్రం నుండి 1,000 బస్సులు, ఇతర ప్రాంతాల నుండి మొత్తం 3,000 బస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ బస్సుల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు గుర్తించి, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసు, అటవీ శాఖ, దేవస్థానం మరియు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పటిష్ట ప్రణాళిక అమలు చేస్తున్నట్లుచెప్పారు.ఫిబ్రవరి 13, 14, 15, 16 తేదీల్లో టోల్ గేట్ల వద్ద రుసుము మినహాయింపు కల్పించినట్లు ప్రకటించారు. రాత్రివేళల్లో కూడా నిరంతర రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. జంతు సంరక్షణలో భాగంగా అటవీ ప్రాంతంలో వాహనదారులు గంటకు 30 కి.మీ. వేగ పరిమితిని పాటించాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి ప్రయాణాల్లో భద్రతా దృష్ట్యా ఒకేసారి పది వాహనాలను కాన్వాయ్ రూపంలో అనుమతించే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. నడకదారిలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్లాస్టిక్ నిషేధం నేపథ్యంలో రెండు, ఐదు లీటర్ల ప్లాస్టిక్ బాటిళ్లకు అనుమతి లేకపోవడంతో అటవీ శాఖ అనుమతి పొంది బుధవారం మధ్యాహ్నం నుండి అర్ధ లీటర్ నీటి బాటిళ్లను తీసుకురావడానికి అనుమతి కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు.భక్తుల క్యూలైన్లలో తాగునీటి సదుపాయంతో పాటు చిన్నారులకు పాలు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున సుమారు 1.50 లక్షల మంది భక్తులు విశ్రాంతి తీసుకునేలా అదనపు చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గురువారం ఒక్కరోజే 71 వేల మంది భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా భక్తులు మరింత సౌకర్యవంతంగా, ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు, భద్రతా ఏర్పాట్లకు భక్తులు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# సైన్స్ ఫెయిర్‌లో చిచ్చర పిడుగుల మెరుపులు

### : విద్యార్థుల ప్రతిభకు ఫిదా అయిన అతిథులు!

**వ్యవసాయం నుండి టెక్నాలజీ వరకు అన్ని రంగాల్లోనూ అదరగొట్టిన నారాయణ స్కూల్ విద్యార్థులు.**




**నంద్యాల ఫిబ్రవరి 12 (రిపబ్లిక్ న్యూస్):-**నారాయణ పాండే హై స్కూల్ ఎన్జీవోస్ కాలనీ నందు స్పార్క్ ఎడ్యుకేషనల్ సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించడం జరిగింది. నారాయణ పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకూబ్ కరెస్పాండెంట్ ఇషాక్ వలి ఆధ్వర్యంలో ఘనంగా సైన్స్ వేర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ హుస్సేన్ భాష ఆపుస్మా డిస్టిక్ ప్రెసిడెంట్ బిజ్జం సుబ్బారెడ్డి అపుస్మా డిస్టిక్ ట్రెజరీ ఎస్ హుస్సేన్ భాష ( సాయి వాణి స్కూల్) పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్నటువంటి అతిథి అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ హుస్సేన్ భాష మాట్లాడుతూ విద్యార్థులు నిర్వహించినటువంటి ప్రాజెక్టు వర్క్ లో వీక్షించడం జరిగింది. ఈ ప్రాజెక్టు వర్క్ ప్రాజెక్ట్ విద్య వైద్యం ఆధ్యాత్మిక టెక్నాలజీ పర్యావరణ వ్యవసాయానికి సంబంధించిన ఎన్నో రకాలైన ప్రాజెక్టులను విద్యార్థులు చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు వీక్షించినటువంటి అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చూసి మంత్రం ముగ్దులు అయి విద్యార్థులకు 10,000 రూపాయల బహుమతి ప్రకటించడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ వి యాకుబ్ గారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రకాల రంగాలకు సంబంధించినటువంటి ప్రాజెక్టులను వీక్షించి విద్యార్థుల ప్రాజెక్టులో సహకరించినటువంటి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అనంతరం విద్యార్థులు విద్యార్థులకు ప్రశంశా పత్రాన్ని మరియు మెడల్స్ బహుమతిగా ఇవ్వడం ఈ కార్యక్రమంలో వికాస్ పాఠశాల కరస్పాండెంట్ వలి నలంద కా రెస్పాండెంట్ ఉత్తేజ్ నవభారత్ పాఠశాల మోహిన్ జివిఆర్ అభ్యుదయ స్కూల్ కరెస్పాండెంట్ హుస్సేన్ వలి మరియు రవి ఆల్ఫా పాఠశాల ఇర్ఫాన్ మరియు నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

# త్రిబుల్ ఐటి కళాశాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

**అసెంబ్లీ వేదిక ద్వారా కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**త్రిబుల్ ఐటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం**

**హామీ ఇచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్**

**శ్రీ సత్యసాయి ప్రతినిధి, ఫిబ్రవరి12,( రిపబ్లిక్ న్యూస్):** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చలువ వల్ల ప్రసిద్ధి గాంచిన పుట్టపర్తికి ప్రపంచ చరిత్ర పటంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. అలాంటి పవిత్ర పుణ్యక్షేత్రమైన పుట్టపర్తి ప్రాంతంలో త్రిబుల్ ఐటి ఏర్పాటు చేసేందుకు పుట్టపర్తిలో అన్ని వసతులతో కూడిన సదుపాయాలు ,మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయన్నారు. త్రిబుల్ ఐటీ ఏర్పాటు చేయడం వల్ల సత్యసాయి జిల్లాతో పాటు అనంతపురం కర్నూలు ,చిత్తూరు, మదనపల్లి,నంద్యాల , అన్నమయ్య,తిరుపతి జిల్లాలలోని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందనీ, విజయవాడ అమరావతిలో గురువారం జరిగిన అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.



**విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎంతో ఇబ్బందికరం**

అదేవిధంగా ఒంగోలు ట్రిబుల్ ఐటీ, ఇడుపులపాయ శ్రీకాకుళం నూజివీడు త్రిబుల్ ఐటీ విద్యార్థులు చదువుతున్న ప్రాంతంలోనే ఆయా కోర్సులు పూర్తి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ ద్వారా రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. ఒంగోలులో త్రిబుల్ ఐటి చదువుతున్న విద్యార్థులు ఇడుపులపాయకు, శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ విద్యార్థులు నూజివీడు వచ్చి ఆయా కోర్సులు పూర్తిచేసుకుని తిరిగి, అదే ప్రాంతానికి వెళ్లి బీటెక్ మిగతా కోర్సులు కొనసాగించేలా ఇబ్బందులు ఉన్నాయని దీని వల్ల ఆయా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎంతో శ్రమ తోపాటు ఎంతో ఇబ్బందికరంగా పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. చదివే క్యాంపస్ లోనే ఆయా కోర్సులు పూర్తిచేసేలా విద్యా శాఖ ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా విన్నవించారు.

**రూ.3 కోట్లతో నిర్మాణ పనులకు నిధులు మంజూరు**

అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గంలోఉన్న ఆరు మండలాలకు కలిపి కేవలం బుక్కపట్నంలో మాత్రమే ఒకే డిగ్రీ కళాశాల ఉందని, ఇది 2018లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఈ ప్రాంత శాసనసభ్యులు అప్పటి మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో అప్పటి ప్రభుత్వం రూ.3 కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేశారు. మొదటి విడతలో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.50 లక్షలు నిధులు మంజూరు చేయడంతో కొంతవరకు డిగ్రీ కళాశాల పనులు మొదలయ్యాయి.

**వైసీపీ ప్రభుత్వంలో కళాశాల నిర్మాణం ఆగిపోయింది**

ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టి ఈ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులకు నిధులు ఇవ్వకపోవడంతో కళాశాల నిర్మాణం పూర్తిగా ఆగిపోయిందనీ తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండడం వల్ల అర్ధాంతరంగా ఆగిపోయిన డిగ్రీ కళాశాల నిర్మాణం పనులు చేపట్టే విధంగా సకాలంలో ప్రభుత్వం నిధులు మంజూరు చేసి త్వరగా వాటిని పూర్తి అయ్యేలా చూడాలని ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును కోరారు.

**విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరిస్తాం**

ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు స్పందిస్తూ, పుట్టపర్తి లో త్రిబుల్ ఐటీ ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి హామీ ఇచ్చారు.అదేవిధంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చెప్పిన వాటిలో రాష్ట్రంలో త్రిబుల్ ఐటీ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందని ,వీటిపై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో నిధుల మంజూరు విషయంపై చర్చించినట్లు మంత్రి నారా లోకేష్ బాబు పేర్కొన్నారు.ఏ క్యాంపస్ లో చదువుతున్న విద్యార్థులు అదే క్యాంపస్ లో ఆయా కోర్సులు పూర్తిచేసేలా నిధులు కేటాయింపు తోపాటు ప్రభుత్వం వీటిపై తప్పకుండా పూర్తి బాధ్యత తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ బాబు తెలిపారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ -బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్**

**అనంతపురం సంక్షేమం, ఫిబ్రవరి 12,(రిపబ్లిక్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టిన జాతీయ సమ్మెకు సంఘీభావంగా వై.యస్.ఆర్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి టవర్ క్లాక్ వద్ద కార్మిక సంఘాలకు సంఘీభావం తెలిపారు. సందర్భంగా కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన విధానాలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ కేంద్రం ప్రభుత్వం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి, నాయకులు చింతా సోమశేఖర్ రెడ్డి, రమేష్ గౌడ్, పెన్నోబులేష్, కొర్రపాడు హుసేన్ పీరా, వెన్నం శివారెడ్డి, ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి, సైఫుల్లా బేగ్, నరసింహులు, చింతకుంట మధు, మల్లెల వేణు, నాగార్జున రెడ్డి, రత్నమయ్య, టీవీ టవర్ నగేష్,పురుషోత్తం రెడ్డి, రామాంజులరెడ్డి, వినిత్, శ్రీనివాసులు, శేఖర్, రఫీ, ముక్తియార్, అశోక్, వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ నాయకులు సంపంగి రామాంజనేయులు, ప్రకాష్, కోటిరెడ్డి, రామంజి రాయల్, అనిల్ కుమార్ గౌడ్ , వెంకట్ రెడ్డి, ఖాజా, కాకర్ల శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సాకే చిరంజీవి, వెంకటేష్ రాయల్ సంజీవ రాయుడు గుజ్జల నారాయణ, సంగమేష్ , సాకే శంకర, సర్దార్, శశి, మణికంఠ, నవీన్ కుమార్, విశ్వతేజ, రమణ, వెంకీ, దివాన్ జిరావ్, నాగేంద్ర, హుస్సేన్, పల్లా శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, గంగధర, వికాస్, చంద్ర నాయక్, శ్రీరాములు , నబి రసూల్, నరసింహారెడ్డి, మహిళా విభాగం నాయకురాళ్లు రాధా యాదవ్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

**ఏ ప్రభుత్వాలైన కార్మికుల శ్రమను దోపిడీ చేయకూడదు**

ఈ సందర్భంగా బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం అన్యాయంగా ప్రవేశపెట్టిన చట్టాలను ఉపసంహరించాలని బీసీ రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాల సమ్మె కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గురువారం అనంతపురం జిల్లాలో ట్రేడ్




యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మిక సంఘాలకు మద్దతు తెలియజేస్తూ కార్మికుల పక్షాన నిలబడడం జరిగిందన్నారు. ప్రపంచం వేగంగా చెందుతున్న వెనకాల కార్మికుల యొక్క శ్రమ, వారి యొక్క కష్టం ఎంతో విలువైందన్నారు. అటువంటి కార్మికులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వాలే ఇవాళ కార్మికులకు వ్యతిరేకంగా నిర్ణయాలను తీసుకోవడాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోందన్నారు. ఏదైతే ప్రవేశపెట్టిన అటువంటి చట్టాలు ఉన్నాయో వాటిని వెంటనే ఉపసంహరించే విధంగా మా యొక్క పోరాటం కొనసాగిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఏ పార్టీలైనా, ఏ ప్రభుత్వాలైన కార్మికుల శ్రమను దోపిడీ చేయకూడదని, క్రియాశీలకమైన కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో భాగస్వాములుగా ఉన్నటువంటి చంద్రబాబు నాయుడుని డిమాండ్ చేస్తున్నామన్నారు. మీరు కార్మికులకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడాన్ని ఇప్పటికైనా గ్రహించి వెంటనే బిజెపి పార్టీతో పోరాటం చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో టిడిపి జనసేన బిజెపి పార్టీలు కావచ్చు ఇది కార్మిక వ్యతిరేక ప్రభుత్వమన్నారు. కార్మికులందరికీ కలుపుకుని దేశవ్యాప్తంగా జరిగే ఉద్యమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలకమైనటువంటి పాత్ర పోషిస్తుందన్నారు. గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో కార్మికుల పక్షాన ఎన్నో విప్లవత్మకమైన మార్పులు తీసుకువచ్చి కార్మికులకు అండగా నిలబడినటువంటి గొప్ప వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. కాబట్టి భావితరాల కార్మికులకు సంబంధించినటువంటి ఏ సమస్య అయినా పరిష్కారం దిశగా మా యొక్క పోరాటం



సమ్మెలో మాట్లాడుతున్న బీసీ రమేష్ గౌడ్

కొనసాగుతుందన్నారు. ఇవాళ కార్మిక సంఘాలకు ఏకతాటి పైన మద్దతు తెలిపినటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అందరికీ కూడా పెద్ద ఎత్తున వచ్చినటువంటి వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

**కార్మికులు పొట్ట కొట్టాలని చూస్తే ఊరుకునేదిలేదు**

**వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పెన్నోబులేసు**

ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు ఓపిరెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున కార్మికులకు సంఘీభావం తెలుపుతున్నామన్నారు. అందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చంద్రబాబు బిజెపితో కుమ్మక్కయ్యాడు కాబట్టి ఇవాళ కార్మికులు పొట్ట కొట్టాలని చూస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఏదైతే చట్టాలను అమలుపరిచారో ఆ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేయని పక్షంలో కార్మికుల వెంట ఉండి చట్టం రద్దు అయ్యేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు.

# గర్జించిన కార్మికులు

**దేశవ్యాప్తంగా సమ్మె విజయవంతం**

**సిఐటియు సిపిఐ సిపిఎం అఖిల భారత సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ**






**గుత్తి ఫిబ్రవరి 11 రిపబ్లిక్ న్యూస్** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా గుత్తి పట్టణంలోనే ఏఐటీయూసీ అనుబంధ సంఘాలైనటువంటి ఆటో డ్రైవర్స్ అమలి వర్కర్లు విద్యుత్ మీటర్ల రీడింగ్ యూనియన్ సిపిఐ సిపిఎం పార్టీ అఖిలభారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో 4 లేబర్ కోడ్ లు ఉపాధి హామీ చట్టం ఉపాధి హామీ చట్టం రక్షణకై ఉద్యోగ ఉపాధి భద్రతకై రైతులకు పంటలకు మద్దతు ధరలకై ఎనిమిది గంటల పని విధానం అమలుకై 2025 విద్యుత్ సవరణ బిల్లు రద్దుకై కనీస వేతనాల పెంపుకై మతోన్మాద కార్పొరేట్ రాజకీయ కియాలకు వ్యతిరేకంగా ఈరోజు దేశవ్యాప్త సార్వార్థిక సమ్మె నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రామదాసు పట్టణ కార్యదర్శి రాజు ఏఐటీయూసీ ఆటో నాయకులు రామంజి సురేష్ నాగార్జున ఏఐటీయూసీ అమాలి యూనియన్ నాయకులు మల్లికార్జున దేవేంద్రప్ప రమణ విద్యుత్ మీటర్ రీడింగ్ నాయకులు రంగస్వామి అఖిలభారత రైతు కూలీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు చక్రపాణి ఉపేంద్ర సిపిఐ నాయకులు సిపిఐ నాయకులు రమేష్ బాబు మధుసూదన్ రావు నరసింహయ్య వెంకట రాముడు భాష డానియల్ సిపిఎం మల్లికార్జున మల్లేష్ రమేష్ రేణుకమ్మ తదిరులు పాల్గొన్నారు

# పిల్లలను రక్షించిన రెండవ పట్టణ పోలీసులు

**టెక్నాలజీ సహాయంతో సకాలంలో స్పందన**

**టూ టౌన్ పోలీసులకు ధన్యవాదాలు తెలిపిన బాధితురాలు**





**నంద్యాల ఫిబ్రవరి 12 (రిపబ్లిక్ న్యూస్) :** పట్టణంలో బుధవారం గిరినాథ్ సర్కిల్లో నివాసముండే శివకుమార్ ఉదయం కుటుంబ కలహాలతో భార్యతో గొడవపడి పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడులి అనంతరం పిల్లలను స్కూల్ వద్ద నుండి తీసుకొని వచ్చి తన స్కూటీపై ఎవరికి చెప్పకుండా వెళ్లిపోవడం జరిగింది దీంతో హుటాహుటిన తల్లి ఆమె తరపు బంధువులు టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎస్సై సురేష్ కి ఫిర్యాదు చేయడం జరిగింది సిఐ అస్రఫ్ ఆదేశాల మేరకు వెంటనే స్పందించిన ఎస్సై సురేష్ శివకుమార్ ఫోన్ ను ట్రాక్ చేయడం జరిగింది శివకుమార్ పిల్లలను తీసుకొని గుత్తి రోడ్డులో వెళ్తుండడం ట్రాక్ లో చూపించింది వెంటనే పిల్లల తల్లిని, వారి బంధువులను స్వయంగా ఒక వెహికల్ ఎస్సై సురేష్ ఏర్పాటుచేసి వారితో కానిస్టేబుల్ కృష్ణమూర్తి ని పంపించడం జరిగింది శివకుమార్ గుత్తిలో వారి సోదరుని ఇంటికి వెళ్లడంతో అక్కడికి చేరుకున్న కానిస్టేబుల్ కృష్ణమూర్తి శివకుమార్ ని కుటుంబ సమస్యలు ఉంటే చట్టపరంగా పరిష్కరించుకోవాలని పిల్లలను ఇలా బెదిరించి తీసుకురావడం నేరమని మందలించి పిల్లలను తల్లి వద్దకు చేర్చారు అనంతరం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్కు బుధవారం రాత్రి 9 గంటలకు చేరుకోవడం జరిగింది. పిల్లలను కుటుంబ కలహాలతో క్షణికావేశంలో ఏదైనా చేస్తాడని భయపడిన తల్లి టూటౌన్ పోలీసులు రక్షించి క్షేమంగా తీసుకొని వచ్చినందుకు గాను ఎస్సై సురేష్ కి ధన్యవాదాలు తెలిపింది తన భర్త శివకుమార్ నుండి రక్షణ కల్పించాలని కోరింది పిల్లల జాగ్రత్త కోసం వెంటనే స్పందించిన టూ టౌన్ పోలీసులు సీఐ అశ్రప్ కి, ఎస్సై సురేష్ కి పట్టణ ప్రజలు, ప్రముఖులు ప్రశంసిస్తున్నారు.

# చట్టం మార్పులను ఉపసంహరించుకోవాలి

**దేశవ్యాప్త సమ్మె అనంత కార్మికుల గర్జన -సిపిఐ(ఎమ్ ఎల్ )లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వేమన**

**అనంతపురం టవర్ క్లాక్, ఫిబ్రవరి 12,(రిపబ్లిక్ న్యూస్):** జాతీయ ఉపాధి హామీ చట్టంలో చేసిన మార్పులను ఉపసంహరించుకోవాలని సిపిఐ (యమ్ యల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వేమన, యస్ సి మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్ బాబు , ఏ ఐ సి సి టి యు జిల్లా కన్వీనర్ పోల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.గురువారం

నగరంలో దేశవ్యాప్త కార్మిక సమ్మె సందర్భంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి టవర్ క్లాక్ వరకు ఏఐటియుసి, అనుబంధ సంఘాలు, యస్ సి మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## అధిక ధరలతో కార్మికుల జీవితం దుర్భరం

ఈ సందర్భంగా సిపిఐ (యమ్ యల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వేమన, యస్ సి మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్ బాబు , ఏ ఐ సి సి టి యు జిల్లా కన్వీనర్ పోల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మికుల హక్కులు, జీవనోపాధి భద్రత, నాలుగు లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ, జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను




తీవ్రంగా విమర్శించారు. కార్మిక చట్టాల సవరణలు కార్మికుల హక్కులను హరించడమే లక్ష్యంగా ఉన్నాయని, ప్రైవేటీకరణ, కాంట్రాక్టు విధానం, ఔట్సోర్సింగ్ విధానాలు కార్మికులను మరింత అస్థిర జీవన పరిస్థితుల్లోకి నెట్టుతున్నాయని పేర్కొన్నారు. కనీస వేతనం అమలు చేయకపోవడం, పెరుగుతున్న ధరల భారంతో కార్మికుల జీవితం దుర్భరంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పాత ఇరవై తొమ్మిది కార్మిక చట్టాల ద్వారా వివాదాలపై లేబర్ కోడ్ లతో పాటు సివిల్ కోర్టుకు వెళ్లే అవకాశం కార్మికులకు ఉంది. లేబర్ కార్డు ఈ అవకాశాలను రద్దు చేస్తున్నాయన్నారు. గతంలో కార్మిక చట్టంలో ఎనిమిది గంటల పని ఓటి మాత్రమే అని ఈ లేబర్ కోడ్స్ లలో ఎనిమిది గంటల పని నిబంధనలను రద్దుచేసి 12 పని నిబంధనలను తీసుకురావడం జరిగిందన్నారు. ఉపాధి హామీ కార్మికులను కనీస వేతనాలు పొందే వ్యవసాయ కార్మికుల లేబర్ కోడ్లలో కార్మికులుగా గుర్తింపు లేదు, హిట్ అండ్ రన్ కేసులలో డ్రైవర్లకు 10 సంవత్సరాల జైలు శిక్ష ఏడు లక్షల జరిమానా నిర్ణయించడం కార్మికులను పూర్తిగా ఇబ్బంది పెట్టడమేనన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను తక్షణమే నిలిపివేయాలని, కార్మికులకు సామాజిక భద్రత, పెన్షన్, ఆరోగ్య సౌకర్యాలు కల్పించాలని, మున్సిపల్ కార్మికులకు సమాన వేతనం, శాశ్వత నియామకాలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం, కార్మికులపై పెరుగుతున్న దోపిడీని అరికట్టడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.



సమ్మెలో మాట్లాడుతున్న సిపిఐ(ఎమ్ ఎల్ )లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వేమన తదితరులు

ఈ కార్యక్రమంలో సీపీఐ (యమ్ యల్) లిబరేషన్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టి.యస్ వలి ఏ ఐ సి సి టి యు జిల్లా అధ్యక్షుడు పరుశురాముడు , అరుణ, నవీర్, గౌస్, ఐ ఎఫ్ టి యు నగర అధ్యక్షుడు దావీదు, రాయలసీమ విద్యావంతుల వేదిక సభ్యులు వెంకటేష్, లక్ష్మీ, యస్.సి మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు సురేష్, ఓబులేష్, వెంకటరత్నం, రాఘవ, వెంకటేష్, జోషఫ్, ఏ ఐ యస్ ఏ జిల్లా ఉపాధ్యక్షులు భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ చేతుల మీదగా చిన్నారికి అక్షరాభ్యాసం..

## చిన్నారికి అక్షరాలు దిద్దించి దీవించిన ఏపీ మాజీ సీఎం..



**ఏపీ బ్యూరో ఇంచార్జ్, ఫిబ్రవరి 12 - (రిపబ్లిక్ న్యూస్ ) -**
తాడేపల్లి లోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఓ అరుదైన ఘటన చోటు చేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్‌ను కలిసేందుకు శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గ పరిధిలోని దండు గోపాలపురం కు చెందిన పార్టీ కార్యకర్త లెనిన్ వివేక్, కుటుంబ సభ్యులు కార్యాలయానికి చేరుకున్నారు. తన సెక్యూరిటీ జగన్ కు తెలిపారు. ఆయన తక్షణమే వారిని లోనికి రమ్మని సెక్యూరిటీ ద్వారా లోనికి తీసుకొచ్చారు. జగన్ ను కలిసామన్న ఆనందంతో వాళ్ళ కళ్ళల్లో ఆనందభాష్పాలు జాలరాలాయి. వైయస్ జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువా కప్పి పూల బొకే అందించి సన్మానించారు. అనంతరం జగన్ చేతుల మీదుగా తమ కుమారుడికి అక్షరాభ్యాసం చేయాలని లెనిన్ కుటుంబ సభ్యులు కోరారు. వారి కోరిక మేరకు చిన్నారికి వైయస్ జగన్ చెయ్యి పట్టుకొని అక్షరాలను దిద్దించాడు. అనంతరం చిన్నారి భార్గవ్ ప్రకాష్‌ను జగన్ ఆశీర్వదించాడు. భార్గవ్ ప్రకాష్ తల్లిదండ్రులు తెగ సంబరపడుతూ తమ కుమారుడికి వైయస్ జగన్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం జరిగినందుకు హర్షిస్తున్నామని గతంలోనూ తమ కుమార్తెకు వైయస్ జగన్ అన్నప్రాసన చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# పురపాలక సంఘం నిధులతో
# కొనుగోలు చేసినవి పత్తా లేవు..

## - బాడుగ కింద ఇతర వాహనాలను చూపిస్తూ బిల్లు సాంక్షన్.. మున్సిపల్ చైర్మన్



**ఏపీ బ్యూరో ఇంచార్జ్, ఫిబ్రవరి 12 - (రిపబ్లిక్ న్యూస్) -**
రాయచోటి మున్సిపాలిటీ నందు ప్రజారోగ్య విభాగానికి సంబంధించిన చెత్త సేకరణకు వినియోగించే నాలుగు ఎలక్ట్రిక్ ఆటోలు, ఒక మామూలు ఆటో, ట్రాలీలు - 2 ఇవి అన్ని గత కొద్ది కాలంగా కనపడటం లేదని ఇవి ఎలా అదృశ్యమయ్యాయో మాకు అంతు చిక్కడం లేదని రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష ఆరోపిస్తూ గురువారం మీడియా దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పురపాలక సంఘం యొక్క నిధులతో కొనుగోలు చేయబడిన నాలుగు ఎలక్ట్రిక్ ఆటోలు, ఒక మామూలు ఆటో, ట్రాలీలు -2 గత కొద్ది రోజుల నుండి కనిపించడం లేదని వాటిని అదృశ్యం చేసి మళ్లీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ బాడుగ ఆటోలను బాడుగ ట్రాక్టర్లను పెట్టి అధికారులు బిల్లు చేసుకుంటున్నారని ఆయన వాపోయాడు. దీనిపై అనేక సార్లు మేము ప్రశ్నించినప్పటికీ ఎటువంటి సరైన సమాధానం రావడంలేదని ఈ రకమైన చర్యలు మున్సిపాలిటీ నందు జరగడాన్ని మున్సిపల్ చైర్మన్ గా తీవ్రంగా ఖండిస్తున్నానని అదే విధంగా దీనిపై సమగ్ర విచారణ జరుపవలసిందిగా పై అధికారులకు మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష విన్నవించారు..

# సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**ఏపీ బ్యూరో ఇంచార్జ్, ఫిబ్రవరి 12 - (రిపబ్లిక్ న్యూస్) -**పుంగనూరు మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 9వ, 10వ తరగతి విద్యార్థినుల పుస్తక పఠనం, నేర్చుకునే సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. 6వ తరగతి బాలికతో గణిత సమస్య పరిష్కారం చేయించి పరిశీలించారు. విద్యార్థినులకు కంటి సమస్యలు ఉన్నాయానని అడిగి విచారించారు. అనంతరం వసతి సదుపాయాలు, భోజన నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సరఫరాను పరిశీలించారు. ఇంగ్లీష్, సైన్స్, గణితంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. బాత్‌రూములను శుభ్రంగా ఉంచాలని, నీటి సరఫరా నిరంతరం ఉండాలని సూచించారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, ఏఎన్ఎంలతో కంటి పరీక్షలు సహా ఆరోగ్య పరీక్షలు తరచూ నిర్వహించాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థినిలు విద్య కొరకు మనల్ని నమ్మి అయిన వాళ్లందరినీ వదిలి వస్తారని వారిని బాగా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఇక్కడ ఉన్న రోజులు విద్యార్థినిలకు అన్ని మనమేనని కాబట్టి కంటికి రెప్పలా కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సూచించారు..

# అత్యాచారం కేసులో ముద్దాయికి యావజ్జీవ కఠిన కారాగార జైలు శిక్ష .. రూ.10,000/-జరిమాన...




**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 12, (రిపబ్లిక్ న్యూస్):** గతంలో కోవెలకుంట్ల టౌన్ శివార్లలో రైల్వే స్టేషన్ రోడ్డు నందు మతిస్థిమితం సరిగా లేని ఫిర్యాది పై ముద్దాయి అత్యాచార నేరము చేశాడని, ఫిర్యాది కోవెలకుంట్ల బస్సు స్టాండ్ నందు ఉండగా ముద్దాయి తనను తన ఇంటివద్ద వదిలిపెడతానని మాయమాటలు చెప్పి తన మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని కోవెలకుంట్ల ఊరి బయటగల రైల్వే స్టేషన్ రోడ్డు వద్దకు తీసుకోని వెళ్లి బలవంతముగా మానభంగశీ చెసి, కంప చెట్లలో వదిలేసివెళ్ళిపొయ్యాడు. ఫిర్యాధి రక్త స్రావముతో నడుచుకుంటూ వచ్చి పెట్రోల్ బంక్ దగ్గర పడుకొని ఉండగా, అక్కడ ఉన్నవారు చూసి భాదితురాలును ఆటోలో కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి పంపినారు. కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఎమ్మెల్సీ ఇంటిమేషన్ వచ్చిన వెంటనే కోవెలకుంట్ల ఎస్ఐ షేక్ మౌలని అక్కడికి వెళ్ళి స్టేట్మెంట్ రికార్డు చేసి కేసు నమోదు చేయగా, ఇన్చార్జ్ సీఐ హనుమంత నాయక్, కేసు దర్యాప్తు చేపట్టి, ముద్దాయిని అరెస్ట్ చేసి, చార్జ్ షీట్ దాకలు చెయ్యడం జరిగింది. కేసు విచారణ సమయములో ముద్దాయి సరిగా హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతూ ఉండడముతో గౌరవ కోర్టు వారును ఎన్.బి.డబ్ల్యూ జారీ చేశారు. సదరు కేసుపై నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డీఎస్పీ ప్రమోద్ ఆధ్వర్యములో ప్రస్తుతం ఉన్న కోవెలకుంట్ల సిఐ హనుమంతు నాయక్ ముద్దాయి ఆచూకి కనుక్కొని గౌరవ కోర్టు నందు ఎం.బి. డబ్ల్యూను ఎక్యూట్ చేశారు. సదరు ముద్దాయిని రిమాండ్ ఖైది గా ఉంచి ట్రయిల్ జరుపవలసినదిగా పోలీసులు సదరు కోర్టు వారిని కోరడము జరిగింది. కోవెలకుంట్ల సిఐ హనుమంతు నాయాక్, ఎస్ఐ మల్లికార్జున రెడ్డి గారు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచడం జరిగింది. కోర్టు ప్రభుత్వ వకీల్ సరళ దేవి, వెంకట లక్ష్మి తమ వాదనలు వినిపించగా గౌరవనీయులైన కర్నూలు కోర్టు నందు లక్ష్మీరాజ్యం విచారణ అనంతరం నేరం రుజువైనందున ముద్దాయికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష, రూ.,10,000/- జరిమాన విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ కేసు నందు గుర్తు తెలియని ముద్దాయిని గుర్తించి, అరెస్ట్ చేసి, కోర్టు నందు సాక్ష్యాధారములతో నిరూపించి, శిక్ష పడేలా చేసిన పోలీసు అధికారులను ఉన్నతాధికారులు అభినందించడమైనది.

## 104 వాహనాల ధ్వంసం..వాటి పరికరాలను తొలగించి అమ్ముకున్న ఘటనపై

# పూర్తి స్థాయి విచారణకు విజ్ఞప్తి.. గడికోట శ్రీకాంత్ రెడ్డి




**అన్నమయ్య బ్యూరో, ఫిబ్రవరి 12 - (రిపబ్లిక్ న్యూస్ ) -**
నాలుగు 104 వాహనాలను యంత్రాలతో ధ్వంసం చేసి వాటి విడిభాగాలను దొంగ చాటును తొలగించి అమ్ముకున్న ఘటనపై కూటమి ప్రభుత్వం తక్షణమే విచారణ చేపట్టి విడిభాగాల దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా ఆరోగ్యం సంక్షేమానికి దివంగత నేత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన మరణాంతరం ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలకు వైద్యసేవలు అందించిన నాలుగు 104 వాహనాలకు చిన్నపాటి మైనర్ రిపేర్లు ఉండడంతో రాయచోటి ఏరియా ఆసుపత్రి లో ఉంచడం జరిగింది. నెల రోజుల క్రిందట వాటిని పట్టణానికి దూరంగా ఉన్న డంపింగ్ యార్డుకు తరలించారు. ఇప్పుడెళ్ళి చూస్తే అక్కడ గుట్టుచప్పుడు కాకుండా యంత్రాల సహాయంతో పగులకొట్టి, వాహనాల విడిభాగాలను తరలించుకు పోయి పెద్దమొత్తంలో అమ్ముకున్నారని శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. ఈ సంఘటన ఎలా జరిగిందో ఒక అధికారి తెలియచేస్తున్నార న్నారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా ఆశ్చర్యానికి గురిచేస్తోందని పేర్కొంటూ, బాధ్యులపై పూర్తి స్థాయి విచారణ జరిపి, వారిని సస్పెండ్ చేసి, ప్రభుత్వ నష్టాన్ని రికవరీ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఉపయోగపడే ప్రజా వాహనాలు - ప్రజా ఆస్థిపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించార న్నారు. కూటమి ప్రభుత్వం 104, 108 సేవలను నిర్లక్ష్యం చేస్తోందని, ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రయివేట్ ఇన్స్యూరెన్స్ కంపెనీలకు అప్పగిస్తోందన్నారు. సుమారు రూ. 3,000 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉంచిందని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని దివంగత నేత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రవేశపెట్టగా ప్రజల దీవెనలతో అధికారాన్ని చేపట్టిన ఆయన తనయుడు వైయస్ జగన్ ప్రభుత్వం దానికి ఊపిరి పోసి ఆయనకంటే దీటుగా బలోపేతం చేశారని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ పథకంలో 1059 జబ్బులుకు వైద్యం అందిస్తుండగా, గత జగన్ పాలనలో 3257 కు పెంచడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ కార్డు పరిమితిని రూ 25 లక్షలకు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. చికిత్సలు/ శస్త్ర చికిత్సల అనంతరం రోగి విశ్రాంతి తీసుకునే సమయంలో జీవన భృతి క్రింద వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా ద్వారా 1519 రకాల జబ్బులకు రోజుకు రూ 225 చొప్పున అందించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ ఆరోగ్య ఆసరాను ఎత్తేసిందన్నారు. ప్రజల హక్కుగా ఉన్న ఆరోగ్యశ్రీని ప్రస్తుతం ఆ పథకాన్ని నిర్వీర్యం చేస్తుండడంతో ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం రాజకీయ నాయకుల ఇళ్ల దగ్గర పడిగాపులు తిరగాల్సిన పరిస్థితి నెలకొందని బిల్లులు, చెక్కుల కోసం ఆత్మాభిమానాన్ని చంపుకుంటూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. ప్రజా సమస్యలపైన, ప్రభుత్వ వైఫల్యాపైన ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపైన, సోషియల్ మీడియా వారిపై పోలీసుల ద్వారా ఒత్తిడి తెస్తూ అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారని గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. ఒక పక్క రౌడీ మూకలు, మరో పక్కన పోలీసులే స్వయంగా రంగంలోకి దిగి, పార్టీలను మార్చేందుకు పోలీసు స్టేషన్ లలోనే పంచాయతీలు చేసి, బెదిరింపు లకు దిగే దుర్మార్గపు పరిస్థితులు దాపురించాయ న్నారు. అధికార పార్టీ తరపున మధ్యవర్తులుగా పోలీసు వ్యవస్థను దిగజార్చు తున్నారన్నారు. 104 వాహనాల దోపిడీ ఘటనను తూతూ మంత్రంగా విచారణ చేస్తున్నట్లుగా తెలుస్తోందన్నారు. ఈ ఘటన వెనుక ఎంతటి పెద్దవాళ్లున్నా బయటకు తీయాలని శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు రక్షణగా నిలిచి అక్రమార్కులకు వ్యతిరేకంగా నిలవాల్సిన కొందరు పోలీసులు అధికార పార్టీ ఒత్తిళ్ల మేరకు పనిచేస్తుండడం దురదృష్ట కరమన్నారు. ఇలా చేస్తున్న వారి వివరాలు పార్టీ దృష్టిలో ఉన్నాయన్నారు. చట్టానికి వ్యతిరేకంగా పనిచేస్తూ అక్రమంగా, అన్యాయంగా పనిచేస్తూ అక్రమ కేసులు పెడుతున్న వారు ఎక్కడున్నా చట్టం నుంచి తప్పించు కోలేరని గడికోట శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు..

# బంజారా మహిళల ఆగడాలను అరికట్టండి..

## - హోలీ పండగ పేరుతో మహిళలు బలవంత ధన వసూలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరిక.. : సిఐ వెంకటేషులు



**అన్నమయ్య బ్యూరో, ఫిబ్రవరి 12 - (రిపబ్లిక్ న్యూస్ ) -**
హోలీ పండుగ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న కొంత మంది బంజారా మహిళల ఆగడాలను అరికట్టాలని జీపీఎస్ గిరిజన ప్రజా సమాఖ్య రాయలసీమ జిల్లాల కమిటీ నాయకుడు మరియు ఆయన బృందం గురువారం ములకలచెరువు సర్కిల్ సిఐ వెంకటేషులును కలిసి వినతి పత్రం అందించి వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజంలో ఎంతో గౌరవంగా ఉన్నత హోదాలో పనిచేస్తున్న బంజారా కమ్యూనిటీ కి చెందిన ఉద్యోగులు, విద్యార్థులు మరియు నాయకులు తలదించుకునే స్థాయికి దిగజారే విధంగా కొంత మంది తాండాలకు చెందిన మహిళలు ప్రతి సంవత్సరం హోలీ పండుగ పేరుతో బస్టాండ్లలో, రైల్వేస్టేషన్లో ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు బహిరంగ ప్రదేశాల్లో తిరుగుతూ ప్రయాణికుల పట్ల, ప్రజల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తూ హోలీ మామూలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తుంటారని వాళ్లు చేసే పనితో సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తుందని అలా ఎవరైనా దౌర్జన్యంగా ధన వసూలు చేస్తే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని పండుగ అయ్యే వరకు వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని సిఐ హెచ్చరించారు. మూడే ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ మా కమ్యూనిటీకి చెందిన వారిలో చదువుకుంటున్న వాళ్ళు, ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు మేధావులు ఎంతో మంది ఉన్నారని మా కమ్యూనిటీ మహిళలు చేసే పనులకు ప్రతి ఒక్కరూ తలదించుకునేలా ఉంటుందని మా కమ్యూనిటీ మహిళలు సామాన్య ప్రజలను పీడిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్కడే కానీ బహిరంగ ప్రదేశాల్లో హోలీ డబ్బులు వసూలు చేసే మహిళలు కనిపిస్తే వారికి తక్షణం అరెస్టు చేసి వారి మీద ఎఫ్ఐఆర్ నమోదు చేసి దీనికి ప్రోత్సాహిస్తున్న వారి కుటుంబ సభ్యుల మీద కూడా చర్యలు తీసుకుని బంజారా కమ్యూనిటీ కి చెందిన ప్రజల యొక్క ఆత్మ గౌరవాన్ని కించపరుస్తున్న ఇలాంటి వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని మూడే నాయక్ తెలిపారు. సామాన్యమైన ప్రజలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నామని బంజారా మహిళలు ఎవరైనా సరే ధన వసూలు చేస్తున్నట్టు మీ దృష్టికి వస్తే తక్షణమే ములకలచెరువు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ములకలచెరువు మండల కేంద్రమైన చుట్టుపక్కల తండాలలో పర్యటిస్తూ తండా మహిళలకు అవగాహన కార్యక్రమాలు కలగజేయాలని సిఐ వెంకటేషులు తెలిపారు. ఈ విధానం జాతి గౌరవాన్ని కించపరిచే విధంగా ఉంటుందని గురువారం నుంచే ములకలచెరువు మండల పరిధిలోని తాండాలలో పర్యటిచ్చి తాండా మహిళలకు కౌన్సిలింగ్ ఇచ్చే కార్యక్రమాలు మొదలు పెడతామని అయినా సరే వారిలో మార్పు రాకపోతే వాళ్లను కట్టడి చేస్తామని వివిధ సెక్షన్ల కింద వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ వెంకటేషులు తెలిపారు. ఈ మేరకు సీఐ వెంకటేశులను గిరిజన నాయకుడు వాళ్లతో ముంచెత్తాడు. ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మూడే ప్రసాద్ నాయక్ కొర్ర సురేంద్ర నాయక్ తనకల్లు మండలం జీపీఎస్ నాయకులు శంకర్ నాయక్, తంబళ్లపల్లి గిరిజన నాయకులు మరియు కొంత మంది గిరిజనులు పాల్గొన్నారు..

## పాలకుల వైఫల్యంతోనే
# సీమ సాగునీటి రంగం అస్తవ్యస్తం

### 'ఎత్తిపోతల' అనీ.. 'గోదావరి బనకచర్ల' అనీ సీమ ప్రజలను మభ్యపెడుతున్నారు.

### నంద్యాలలో 'సీమకు కావాలి - విచక్షణ జ్ఞానం' పాట విడుదల.. ప్రాజెక్టుల సాధనే లక్ష్యం!




**నంద్యాల ఫిబ్రవరి 12 (రిపబ్లిక్ న్యూస్) :**
రాయలసీమ అభివృద్ధి కోసం నందమూరి తారకరామారావు, వైయస్ రాజశేఖరరెడ్డి గార్లు చేపట్టిన పలు ప్రాజెక్టులను వారి వారసులైన చంద్రబాబునాయుడు, జగన్మోహన్ రెడ్డి గార్లు కొనసాగించకపోవడం వలన రాయలసీమ సాగునీటి రంగం తీవ్ర అస్తవ్యస్తంగా తయారయిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు దశాబ్దాల కిందట మొదలైన తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు - నగరి ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం వలన నిర్దేశిత ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీరందదక పోవడం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఇది పాలకుల వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు నుండి ముప్పై రోజులలో రోజుకు నాలుగు టియంసిల చొప్పున 120 టియంసిల నీరు తెచ్చే అవకాశాలు వున్నప్పటికీ ఇది వదిలిపెట్టి ఒకరేమో రాయలసీమ ఎత్తిపోతల అని మరొకరేమో గోదావరి బనకచర్ల అని ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాయలసీమతో పాటు సమగ్ర ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికై ప్రజలలో చైతన్యం, సామాజిక అవగాహన పెంపొందించడానికి రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో గురువారం నంద్యాల పట్టణంలోని ఐఎంఏ హాల్ నందు

"ప్రతి మనిషీ లోకజ్ఞానే !
ప్రతి మనిషీ తత్వవేత్తే !
ప్రతి వ్యక్తీ చైతన్యవంతుడే !
సీమకు కావాలి విచక్షణ జ్ఞానం !"

గీతాన్ని గురురాజ గ్రూపు సంస్థల అధినేత దస్తగిరిరెడ్డి, ప్రముఖ ఈ ఎన్ టి వైద్య నిపుణులు డాక్టర్ మధుసూదనరావు, విశ్రాంత ఎస్బిఐ మేనేజర్ సిద్ధిఖీ లతో పాటను ఆవిష్కరించారు.

అనంతరం వక్తలు మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగించేలా పాటను గీతాన్ని రూపొందించిన దశరథరామిరెడ్డికి అభినందనలు తెలుపుతూ రాయలసీమ అభివృద్ధికి కోసం రాయలసీమ సాగునీటి సాధన సమితి చేపట్టే కార్యక్రమాలకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రజలలో చైతన్యం తీసుకొచ్చి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి మన హక్కులను సాధించుకోవడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సాహితీ వేత్తలు మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధి కోసం తాము కూడా సాహిత్యాలతో రాయలసీమ ఉద్యమానికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. అంతకుముందు బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్, తెలుగుగంగ, యస్ ఆర్ బి సి, ఎస్కేప్ ఛానల్ దగ్గర జరిగే అస్తవ్యస్త నీటి విడుదల గురించి తద్వారా ఆయా ప్రాజెక్టుల రైతులు పడుతున్న కష్టాలతో రూపొందించిన డాక్యుమెంటరీ ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో డాక్టర్ రమణారెడ్డి, న్యాయవాదులు శంకరయ్య, అసదుల్లా, నందిరైతు సమాఖ్య అధ్యక్షులు బెక్కం రామసుబ్బారెడ్డి, ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ గౌస్, సాహితీవేత్తలు అన్నెం శ్రీనివాసరెడ్డి, కొప్పుల ప్రసాద్, మహమ్మద్ రఫి, గాయకులు శివరామిరెడ్డి, నారాయణగౌడ్, బాలవుశేని, ఆల్ మదర్ ఫౌండేషన్ నాయకులు ఆకుమల్ల రహీం, విశ్రాంత ఆంధ్రాబ్యాంక్ ఎజియం శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్పు విద్యార్థి దశలోనే మొదలవ్వాలి..

అదే సమాజ పరివర్తనకు బాట..

- "క్రమశిక్షణ కలిగిన విద్యార్థులే రేపటి ఆదర్శ పౌరులు..
- రాయచోటిలో 'ప్రవర్తన - పరివర్తన' సదస్సు కు ముఖ్య అతిథిగా - జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి
- 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు పంపిణీ..
- ఆల్ ది బెస్ట్ అంటూ విద్యార్థుల్లో ఉత్తేజం..



**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12 - (రిపబ్లిక్ న్యూస్) -** మదనపల్లి :- విద్యార్థులు విజ్ఞానంతో పాటు వినయం, క్రమశిక్షణను అలవరుచుకున్న ప్పుడే పరిపూర్ణ మానవులుగా ఎదుగుతారని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో రాయచోటి పట్టణం లోని కొత్తపల్లి ఉర్దూ హైస్కూల్‌లో నిర్వహించిన "కొత్తపల్లి వార్డు పర్యటన మరియు విద్యార్థుల ప్రవర్తన - పరివర్తన" అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష కిట్లను స్వయంగా అందజేశారు. విద్యార్థులకు "ఆల్ ది బెస్ట్" చెప్తూ రాబోయే పరీక్షల్లో ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి, ఉత్తమ ప్రతిభ కనబరచాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ "మార్పు విద్యార్థితో మొదలవ్వాలని అది సమాజ పరివర్తనకు దారితీయాలన్నారు. రాయచోటి పోలీసులు రూపొందించిన సామాజిక అవగాహన సందేశాలను అభినందించారు. యువత మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా వ్యసనం వంటి తప్పుడు మార్గాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణే విజయానికి తొలిమెట్టన్నారు. సైబర్ నేరాలు మరియు ట్రాఫిక్ నిబంధనల పట్ల నిరంతరం చైతన్యంతో ఉండాలని, వార్డులో అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. వార్డుల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని, సమస్య ఏదైనా భయం లేకుండా పోలీసులను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. మహిళల రక్షణ కోసం 'శక్తి' యాప్ వంటి వాటిపై అవగాహన పెంచుకోవాలని కోరారు. వార్డ్ లోని యువకులను స్పోర్ట్స్ & గేమ్స్ లో ప్రతిభ చూపాలని ప్రోత్సహిస్తూ, క్రికెట్ కిట్ ను వాలీబాల్ కిట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి డిఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, రాయచోటి పట్టణ సీఐ బి.వి. చలపతి, ట్రాఫిక్ సీఐ ఎస్. కుళాయప్ప, ఎస్ఐ లు విష్ణువర్ధన్, జహీర్, ఉర్దూ అకడమిక్ మానిటరింగ్ అధికారి పి. మహమ్మద్ ఖాన్, కొత్తపల్లి ఉర్దూ హైస్కూల్ హెడ్ మాస్టర్ సి. మొహిద్దిన్ బాషా గారు, మరియు మోటివేషనల్ స్పీకర్ డి.జి. రామ్మూర్తి, హెడ్ కానిస్టేబుళ్లు, రాయచోటి పట్టణ పోలీసులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## నాలుగు లేబర్ కోర్సు రద్దు చేయాలనీ భారీ ప్రదర్శన



**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 12,( రిపబ్లిక్ న్యూస్):-** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సమ్మెలో భాగంగా బండి ఆత్మకూరులో సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. గురువారం సిఐటియు జిల్లా నాయకులు రత్నమయ్య, మండల నాయకుడు రాజు, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్ ,మండల నాయకుడు రామచంద్రుడు, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు వెంకట రమణమ్మ, శ్యామలమ్మ, ఆశా యూనియన్ నాయకురాలు సుశీలమ్మ, భాగ్యమ్మ ఇలా అన్ని అనుబంధ సంఘాలను కలుపుకొని స్థానిక బస్టాండ్ ను నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి 2005 మహాత్మా గాంధీ చట్టాన్ని పునరుద్ధరించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుతూ కవులు రైతులకు అన్ని రకాల పంటలకు మద్దతు ధర పార్లమెంటులో చట్టం తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సువర్ణమ్మ, స్రవంతి, సుబ్బరాయుడు, శిరోమణి, స్వచ్ఛభారత్ కార్మిక సంఘం నాయకులు ఖాదరయ్య, శీను, ఆటో యూనియన్ నాయకులు ఏసన్న, రాజు, రైతు సంఘం నాయకులు లింగన్న, ఫీల్డ్ అసిస్టెంట్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ప్రతిష్ట చర్యలు

### - ఏఎస్పీ మంద జావలి -ఓంకారంలో మహాశివరాత్రి ఏర్పాట్ల పరిశీలన



**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 12,( రిపబ్లిక్ న్యూస్):-** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నల్లమల అటవీ ప్రాంతంలోని ఓంకార క్షేత్రంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పటిష్ట భద్రతా చర్యలు చేపట్టనున్నట్లు ఏఎస్పి మంద జావలి తెలిపారు. గురువారం ఆమె ఓంకార క్షేత్రంలో మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించారు. ఆమె దేవస్థానం చైర్మన్ అల్లే చెన్నారెడ్డి, పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, బండి ఆత్మకూరు తహసిల్దార్ పద్మావతి, ఎస్సై జగన్మోహన్, ఈవో నాగప్రసాద్ లతో కలిసి క్షేత్ర స్థాయిలో తిరిగి క్యూలైన్లు, వాహనాలు నిలుపుదల స్థలమును పరిశీలించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేయాలని ఆమె ఆలయ అధికారులను ఆదేశించారు. వారి వెంట పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రంజాన్ పవిత్ర మాసంలో ప్రార్థనల కోసం ప్రభుత్వ ఉద్యోగులకు ఒక గంట ముందస్తు వెసులుబాటు

### సీఎం చంద్రబాబుకి, మైనారిటీ మంత్రి ఫరూక్ కి, కృతజ్ఞతలు తెలిపిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్



**నంద్యాల ఫిబ్రవరి 12( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 16 నుంచి మార్చి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ముస్లిం ఉద్యోగులకు ప్రార్థనల నిమిత్తం సాయంత్రం పనివేళం ముగింపుకు ఒక గంట ముందుగానే వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జార్ చేసినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. ఈ వెసులుబాటు ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ సిబ్బంది, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల సిబ్బంది సహా అన్ని ప్రభుత్వ ప్రైవేటు శాఖల్లో విధులు నిర్వహించే ముస్లిం ఉద్యోగులందరికీ వర్తిస్తుందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. ఈ మేరకు సంబంధిత ప్రభుత్వ శాఖల విభాగాధిపతులు, జిల్లా కలెక్టర్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులు మినహా, రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులు తమ మతపరమైన ఆచారాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించుకునేలా మానవతా పరమైన నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్న ట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ తెలిపారు. అలాగే మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి భావోద్వేగాలు, సంప్రదాయాలను గౌరవిస్తూ ఈ నిర్ణయాన్ని ప్రభుత్వస్థాయిలో అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరుక్ ఈ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేశారు. అలాగే నిరంతరం కృషి చేసిన నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం డి ఫిరోజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ మాసంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మైనారిటీల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ పేర్కొన్నారు.

## క్షేత్రస్థాయిలో పర్యటించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 12, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు జరుగుచున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భక్తుల సౌకర్యాలను, బందోబస్తు ఏర్పాట్ల గురించి తెలుసుకునేందుకు శ్రీశైల క్షేత్రం నందు లడ్డు కౌంటర్, శివాజీ గోపురం, అమ్మవారి దేవాలయం, గుడి లోపలి ప్రదేశంలోనే వివిధ ప్రాంతాలు, క్యూలైన్ ప్రదేశాలు, నాగుల కట్ట, చంద్రావతి కళ్యాణ మండపం, విఐపి ఎంట్రన్స్, హరిహరరాయ గోపురం,మొదలగు ప్రాంతాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

## కేంద్ర లేబర్ కోడ్‌లపై ఆగ్రహం - యుజెఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

### భారత్ బంద్‌కు మద్దతుగా గుత్తి పెట్రోల్ బంక్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 12)** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్త భారత్ బంద్‌కు మద్దతుగా గుత్తి పెట్రోల్ బంక్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఈ ర్యాలీ సాగింది.

ర్యాలీకి రాయలసీమ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ నాయకులు సత్యన్న జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్‌ల వల్ల దేశ కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు రక్షణ లేకుండా చేసే పరిస్థితులు నెలకొన్నాయని, నాలుగో స్థంభమైన మీడియా వర్గ హక్కులను హరించే దుస్థితి ఏర్పడిందన్నారు.

లేబర్ కోడ్‌లపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసి వాటిని రద్దు చేయాలని, లేనిపక్షంలో కార్మిక వర్గం చేపట్టే పోరాటాలకు యుజెఎఫ్ మరియు రాయలసీమ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘాలు మద్దతు తెలుపుతాయని హెచ్చరించారు.


ర్యాలీ అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గిలిగిత్త విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి యు.రాజశేఖర్, నగర అధ్యక్షులు పి.నాగేందర్, జిల్లా కోశాధికారి సంధ్యాప్రసాద్, గౌరవాధ్యక్షులు పి.యూసుఫ్ ఖాన్, వ్యవస్థాపక నాయకులు వి.విజయ్ కుమార్ తదితరులు ప్రసంగించారు.వారు మాట్లాడుతూ సమాజ గమనంలో జర్నలిస్టులు కీలక భాగమని, వాస్తవాలు వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడం, దాడులు చేయడం, కొన్ని సందర్భాల్లో హత్యలకు పాల్పడటం వంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్, స్వంత ఇంటి కల, ఆరోగ్య బీమా, విద్యా రాయితీలు, రైల్వే పాస్‌లలో కూడా వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఓర్వకల్ మండల నాయకులు రామకృష్ణ గౌడ్, జిల్లా నాయకులు వారణాసి ప్రసాద్, చంద్రశేఖర్, నాగరాజు, ఎస్.కె.మధు, కిషోర్ రెడ్డి, వై.వెంకటేశ్వర రెడ్డి, దామోదరం సంజీవయ్య, మల్లికార్జున, లక్ష్మన్న తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వదంతులను నమ్మవద్దు -కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్

### బి.క్యాంప్ ఘటనపై భయపడాల్సిన అవసరం లేదు మతిస్థిమితం లేని వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగింపు తప్పుడు ప్రచారాలపై కఠిన చర్యలు.



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 12)** కర్నూలు పట్టణంలోని బి.క్యాంప్ ప్రాంతంలో పిల్లలను తీసుకెళ్లే వ్యక్తి దొరికాడని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోల నేపథ్యంలో ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ తెలిపారు.సదరు వ్యక్తిని కర్నూలు త్రీ టౌన్ పోలీసులు గుర్తించి విచారించగా, అతను ఒడిశాకు చెందిన మతిస్థిమితం లేని వ్యక్తి అని తేలినట్లు తెలిపారు. అనంతరం అతడిని అతని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు వెల్లడించారు.సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు సమాచారం, వదంతులను నమ్మి ప్రజలు భయభ్రాంతులకు గురికాకూడదని డిఎస్పీ సూచించారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## లోద్ది పల్లె గ్రామ సచివాలయంను సందర్శించిన ఓర్వకల్లు ఎంపీడీవో

**ఓర్వకల్లు ప్రతినిధి, ఫిబ్రవరి 12, (రిపబ్లిక్ న్యూస్)**ఓర్వకల్ మండలం లొద్ది పల్లె గ్రామంల సచివాలయంలోMPDO, DY.MPDO మరియు MSGO ఓర్వకల్లు వారు లోద్దిపల్లె గ్రామ సచివాలయం సందర్శించి ఇంటి పన్ను వసూళ్లు మరియు ప్రభుత్వ సర్వేలు తక్కువగా ఉన్నందున సిబ్బంది అందరితో రివ్యూ చేసి వీలైనంత త్వరగా సర్వేలు పూర్తి 14 వ తారీఖు లోగా 100 శాతం పన్నులు వసూలు చేయవలసినదిగా ఆదేశించడమైనది లోద్ది పల్లె గ్రామ ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని చెప్పారు



## నంద్యాల జిల్లాలో రంజాన్ ఉపవాస కాలెండర్ ఆవిష్కరణ






**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 12, (రిపబ్లిక్ న్యూస్):** ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా, నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాష సిద్ధికి ఆధ్వర్యంలో గురువారం 'రంజాన్ ఉపవాసాల టైం టేబుల్ (క్యాలెండరు)' ను ఘనంగా ఆవిష్కరించారు. పవిత్ర రంజాన్ నెలలో ఉపవాస దీక్షలు (రోజా) పాటించే భక్తులకు సెహ్రీ, ఇఫ్తార్ సమయాల పట్ల స్పష్టతనిచ్చేందుకు ఈ క్యాలెండర్‌ను రూపొందించినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. జిల్లాలోని భౌగోళిక పరిస్థితులను బట్టి ఖచ్చితమైన సెహ్రీ ముగింపు మరియు ఇఫ్తార్ ప్రారంభ సమయాలను ఇందులో పొందుపరిచారు. పవిత్రత: రంజాన్ మాసం కేవలం ఉపవాసానికే పరిమితం కాకుండా, ప్రార్థనలు, దానధర్మాలు, క్రమశిక్షణతో కూడిన జీవనానికి నిదర్శనమని ఇమాములు పేర్కొన్నారు.పుణ్యఫలం: ఈ నెలలో చేసే ప్రతి మంచి పనికి అల్లాహ్ డెబ్బై రెట్లు అధిక పుణ్యఫలాన్ని ప్రసాదిస్తారని, పేదలకు సహాయం చేస్తూ భక్తిశ్రద్ధలతో గడపాలని వారు పిలుపునిచ్చారు."ముస్లిం సోదరులందరూ ఈ కాలెండర్ ఆధారంగా సమయపాలన పాటిస్తూ, పవిత్ర రంజాన్ మాసం యొక్క పూర్తి పుణ్యఫలాన్ని పొందాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు, అంజాద్ బాషా సిద్ధికి హాఫిజ్ అబ్దుల్ సలాం, హాఫిజ్ ఇంతియాజ్ మౌలానా, అబ్దుల్ రౌఫ్ మౌలానా, అబ్దుల్ కలాం మౌలానా, అబ్దుల్లా మన్సూర్, ఖాజా హుస్సేన్, రజాక్, అబ్దుల్ రహమాన్, అబ్దుల్ మజీద్, షాకీర్ ఖాజా పలువురు మత పెద్దలు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మసీదుల ద్వారా ఈ క్యాలెండర్లను భక్తులకు పంపిణీ చేయనున్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ సమయపాలన టైం టేబుల్ క్యాలెండర్ పంపిణీకి చేయూతనిందిస్తున్న నంద్యాల అంజన సంస్థ అధ్యక్షులు ఎన్ ఎం డి ఖుదుస్ కు ఇమాముల సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# లేబర్ కోడ్లు రద్దు చేయాల్సిందే

## కార్మిక, రైతు, జర్నలిస్ట్ సంఘాల గర్జన - కర్నూలులో భారీ ప్రదర్శన

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 12)**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, జర్నలిస్ట్ సంఘాలు డిమాండ్ చేశాయి. దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా కర్నూలు నగరంలో జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు.ప్రదర్శన అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన సభలో సిఐటియు న్యూసిటీ కమిటీ కార్యదర్శి ఆర్. నరసింహులు, ఏఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు.

సభలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్, సిఐటియు రాష్ట్ర నాయకురాలు పి. నిర్మల, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. అంజిబాబు తదితరులు ప్రసంగించారు.వక్తలు మాట్లాడుతూ 1926 ట్రేడ్ యూనియన్ చట్టం నుండి 2008 అసంఘటిత కార్మికుల సామాజిక భద్రత చట్టం వరకు ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకువచ్చారని విమర్శించారు. ఈ కోడ్లు కార్మికుల హక్కులను బలహీనపరుస్తున్నాయని, పి.ఎఫ్., ఈఎస్ఐ, గ్రాట్యుటీ వంటి సామాజిక భద్రతా చట్టాలను దెబ్బతీస్తున్నాయని









పేర్కొన్నారు.స్వాతంత్ర్యానికి ముందు నుంచే ఉన్న యూనియన్ ఏర్పాటు హక్కు, పారిశ్రామిక వివాదాల చట్టం ద్వారా లభించిన సమ్మె హక్కు వంటి అంశాలను కూడా ఈ కోడ్లు పరిమితం చేస్తున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె దేశ భవిష్యత్తు కోసం చేస్తున్న పోరాటమని అభివర్ణించారు.వ్యవసాయ రంగంలో తీసుకువచ్చిన మార్పులపై కూడా నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. విత్తన చట్టంలో మార్పుల వల్ల రైతులు నష్టపోతున్నారని, కొత్త చట్టాల కారణంగా కంపెనీలకు లాభం, రైతులకు నష్టం జరుగుతోందని అన్నారు. విద్యుత్ చట్టం మార్పులతో ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతుందని హెచ్చరించారు.ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, కూలీలు, ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలంటూ పిలుపునిచ్చారు.దేశవ్యాప్త సమ్మెకు యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు గిలిగిత్త విజయ్ కుమార్, కార్యదర్శి యు. రాజశేఖర్ తదితరులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. విద్యార్థి, యువజన, మహిళా సంఘాల నాయకులు మరియు పలు కార్మిక సంఘాల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 104, మున్సిపల్ వాహనాల అక్రమ అమ్మకంపై కఠిన చర్యలు తీసుకోవాలి..

### మదన మోహన్ రెడ్డి -టీడీపీ మంత్రికి, నాయకులకు సంబంధం లేదని వ్యాఖ్యలు..

**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 12 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన నాలుగు 104 వాహనాలు, మున్సిపాలిటీకి సంబంధించిన రెండు ట్రాక్టర్లు, ఐదు ఎలక్ట్రిక్ ఆటోలు, రెండు వాటర్ ట్యాంకులను కుట్రపూర్వకంగా పట్టణ శివార్లలోని డంపింగ్ యార్డుకు తరలించి అక్కడే పగులగొట్టి అమ్మివేసి లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని కాజేశారని 20వ వార్డు కౌన్సిలర్ డా. పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి ఆరోపించారు. ఈ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడే 104 వాహనాలు, పట్టణ అభివృద్ధికి ఉపయోగపడే మున్సిపల్ వాహనాలను అధికారులకు తెలియకుండా అక్రమంగా తరలించడం అత్యంత దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సొమ్ముతో కొనుగోలు చేసిన ఆస్తులను స్వార్థ ప్రయోజనాల కోసం ధ్వంసం చేసి అమ్ముకోవడం ప్రజల నమ్మకాన్ని మోసం చేయడమేనని మండిపడ్డారు. ఈ ఘటనపై



మున్సిపల్ కమిషనర్ రవి అర్బన్ సీఐ చలపతిలకు రాతపూర్వక ఫిర్యాదు చేసి తక్షణ విచారణ చేపట్టాలని కోరినట్లు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్సిపాలిటీలో 11వ వార్డు సచివాలయ సెక్రటరీగా పనిచేస్తూ మున్సిపాలిటీలో ఎఫ్1 ఇంచార్జ్ గా విధులు నిర్వహిస్తున్న ఈడిగ నరసింహులు, అలాగే శానిటేషన్ పనులు నిర్వహిస్తున్న కొందరు అధికారులతో కుమ్మక్కై ఈ అక్రమాలకు పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలు చేశారు. లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని స్వాహా చేసిన ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ అక్రమాలు చాలాకాలంగా జరుగుతున్నాయని, ప్రజల ఆస్తిని దోచుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో మూడేళ్ల క్రితం పాలకవర్గంలోనే ఉన్న కొందరు అధికారులతో కుమ్మక్కై సుమారు రూ.30 లక్షల విలువ చేసే ప్రజా వాహనాలు, సామాగ్రిని కేవలం రూ.3 లక్షలకే అమ్మేశారని ఆయన ఆరోపించారు. 104 వాహనాలు, మున్సిపల్ వాహనాల అక్రమ అమ్మకం ఘటనలో మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి గానీ, తెలుగుదేశం పార్టీ నాయకులకుగానీ ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మున్సిపల్ పరిపాలనలో పారదర్శకతను కాపాడేందుకు ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని డా. పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు..

# పగలు పూటే దొంగతనండ అడ్డొచ్చిన మహిళను నెట్టేసి పరార్!

### సీసీటీవీ క్లూస్‌తో హైదరాబాద్ దొంగలు కర్నూలులో అరెస్ట్ -7 తులాల బంగారం రికవరీ

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 12)**
కర్నూలు పట్టణంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతోష్ నగర్‌లో నివాసం ఉంటున్న ల్యాబ్ టెక్నీషియన్ మద్దిలేటి ఇంటిలో జనవరి 29వ తేదీన మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ఇంటికన్నపు దొంగతనం జరిగింది.దొంగలు సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు అపహరించి పారిపోతుండగా అడ్డుకోవడానికి ప్రయత్నించిన మద్దిలేటి భార్య లక్ష్మీదేవి మరియు ఆమె కుమార్తెను గట్టిగా నెట్టివేసి మోటార్ సైకిల్‌పై పరారయ్యారు. ఈ ఘటనలో లక్ష్మీదేవికి గాయాలు కావడంతో, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కేసును ఛేధించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, డిఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో నాలుగో పట్టణ సీఐ విక్రమ సింహ, ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, కానిస్టేబుళ్లు మురళీధర్ మరియు లక్ష్మీనారాయణలతో ప్రత్యేక బృందం ఏర్పాటైంది.
ఈ బృందం కర్నూలు నుండి షాద్‌నగర్ వరకు సీసీటీవీ



ఫుటేజ్‌లను క్షుణ్ణంగా పరిశీలించి, ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేస్తూ నిందితుల కదలికలను గమనించింది. దర్యాప్తులో మారేడుపల్లి నివాసి బిజినమైన రఘు మరియు సికింద్రాబాద్‌కు చెందిన టమటార్ శివా సింగ్‌లను నిందితులుగా గుర్తించారు.ఈ రోజు ఉదయం సుమారు 9 గంటలకు మునగాలపాడు గ్రామ శివారులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ సమీపంలోని బంజారా హిల్స్ వెంచర్ వద్ద ఇద్దరినీ అరెస్టు చేసి, వారి వద్ద నుండి సుమారు 7 తులాల బంగారు ఆభరణాలు మరియు నేరానికి ఉపయోగించిన టీవీఎస్ మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.
ప్రధాన నిందితుడు టమటార్ శివా సింగ్‌పై గోపాలపురం, తుకారాం గేట్, చిలకలగూడ, మేడిపల్లి, హయత్‌నగర్, అంబర్‌పేట్, ఘట్‌కేసర్, జవహర్‌నగర్, గాంధీనగర్, బాలనగర్, మారేడుపల్లి, సుల్తాన్ బజార్, పేట్ బషీర్‌బాగ్ తదితర పోలీస్ స్టేషన్లలో 28కి పైగా ఇంటికన్నపు దొంగతనాల కేసులు నమోదై ఉన్నాయి.
ఇక మరొక నిందితుడు బిజినమైన రఘుపై కూడా 15కు పైగా దొంగతనాల కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 2021లో శివా సింగ్‌పై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి చంచల్‌గూడ జైలులో ఏడాది పాటు నిర్బంధించినట్లు వెల్లడించారు.నాలుగో పట్టణ సీఐ విక్రమ సింహ మాట్లాడుతూ, బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, విలువైన ఆభరణాలను బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని కర్నూలు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రైతుల కళ్లలో ఇంకా చీకటే

### చుక్కల భూములకు అరుంధతి చూపిస్తామన్న ప్రభుత్వం

-పరిష్కారంలో విఫలమైందని ఆరోపణ జిల్లా వారీగా శ్వేతపత్రం విడుదల చేయాలని వి.వి.నాయుడు డిమాండ్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 12)**
రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ ప్రక్షాళన పేరుతో భారీ ప్రకటనలు చేస్తున్నప్పటికీ, చుక్కల భూముల సమస్యల పరిష్కారంలో మాత్రం విఫలమైందని రాయలసీమ యువజన పోరాట సమితి అధ్యక్షులు వి.వి.నాయుడు తీవ్ర విమర్శలు చేశారు. కర్నూలు నగరంలోని బిర్లా కంపౌండ్ కార్యాలయంలో రైతులతో సమావేశమైన ఆయన, ప్రభుత్వ హామీలు కేవలం సభలకే పరిమితమయ్యాయని ఆరోపించారు.
“చుక్కల భూముల సమస్యలను ఆగమేగాల మీద పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి పదే పదే చెబుతున్నారు. స్పెషల్ క్యాంపులు, రెవెన్యూ క్లీనిక్‌లు అంటూ హడావుడిగా దరఖాస్తులు తీసుకుంటున్నారు. కానీ ఆ అప్లికేషన్‌ల గతి ఏమిటి? ఎన్ని పరిష్కరించారు? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి?” అని ఆయన ప్రశ్నించారు. ప్రతి నెల పెన్షన్ పంపిణీకి, పాసుబుక్కుల పంపిణీకి టార్గెట్లు పెట్టే ప్రభుత్వం, భూముల అసలు సమస్యల పరిష్కారానికి మాత్రం స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించకపోవడం విచారకరమని అన్నారు. రీ-సర్వే అనంతరం గతంలో పట్టా భూములుగా ఉన్న అనేక భూములు ‘ప్రభుత్వ భూమి’గా మారిపోయాయని, మ్యూటేషన్ ప్రక్రియను ఏడాదిన్నరగా నిలిపివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.
గార్గేయపురం గ్రామానికి చెందిన రైతు వెంకటరెడ్డి



మాట్లాడుతూ, తమ భూములకు 1932 కంటే ముందున్న రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నప్పటికీ రీ-సర్వే తర్వాత పేర్లు తొలగించి ప్రభుత్వ భూమిగా నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సర్వే నంబరులో రియల్టర్ కొనుగోలు చేసిన భూమిని మాత్రం పట్టాగా మార్చారని ఆరోపించారు.కల్లూరు మండలానికి చెందిన రైతు వెంకటేష్ మాట్లాడుతూ, తమ మండలంలో చుక్కల భూములపై తీసుకున్న దరఖాస్తుల్లో ఒక్కటీ పరిష్కారం కాలేదని తెలిపారు. సభల్లో చెప్పే మాటలు, ఫీల్డ్‌లో జరిగే చర్యలు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు.
రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిల్లా వారీగా వచ్చిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన కేసులు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని, రీ-సర్వే లోపాలపై ప్రత్యేక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వి.వి.నాయుడు డిమాండ్ చేశారు. యుద్ధప్రాతిపదికన మ్యూటేషన్ ప్రక్రియను పునఃప్రారంభించాలని కోరారు.
లేకపోతే “చుక్కల భూముల సమస్యలకు పరిష్కారం” అన్న హామీ మరో రాజకీయ నినాదంగానే మిగిలిపోతుందని, రైతులు న్యాయం కోసం కార్యాలయాల మెట్లు ఎక్కాల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో రైతులు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# గుండంపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

**మల్లాపూర్ పిబ్రవరి 12 (రిపబ్లిక్ న్యూస్)**
రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో గురువారం కేడీసీసీ బ్యాంకు మల్లాపూర్ శాఖ వారు “కేవైసీ- సురక్షిత బ్యాంకింగ్ కు మీ తొలి అడుగు“ అనే నినాదంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బి ఐ)రూపొందించిన అవగాహన ప్రచార



పోస్టర్ను గ్రామంలో గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నరసయ్య ఆవిష్కరించారు. బ్యాంకు మేనేజర్ భూక్య ప్రవీణ్ మాట్లాడుతూ ఖాతాదారులు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా తమ కేవైసీని అప్డేట్ చేసుకోవాలని పేర్కొన్నారు. డిజిటల్ లావాదేవీలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచనలు అందించారు. అదేవిధంగా కేడీసీసీ బ్యాంకు డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేటు ఇస్తుందని ఖాతాదారులు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్లు చేయాలని కోరారు. గుండంపల్లి గ్రామ సర్పంచ్ పద్మా నరసయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవింగ్ ఖాతా కలిగి ఉండాలని , నగదు రహిత లావాదేవీల పట్ల అప్రమత్తతతో ఉండాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ఎష్ట శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు, సిబ్బంది శ్రావణ్, ప్రవీణ్, రంజిత్, మల్లాపూర్ మరియు సిర్పూర్ సొసైటీ సెక్రటరీలు పాదం భూమేష్, మామిడి రాజేశ్వర్ రెడ్డి , గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మున్సిపల్ కౌంటింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి

### ---జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12( రిపబ్లిక్ న్యూస్)**మున్సిపల్ ఎన్నికల్ కౌంటింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.తూప్రాన్, నర్సాపూర్, రామాయంపేట మున్సిపల్ ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఆర్డీవో ,మున్సిపల్ కమిషనర్ లతో కలసి పరిశీలించారు.కౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం నియమాలను పాటించి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పక్రియ జరగాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామని,రేపు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అయితుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున శాంతి భద్రతకు భంగం కలుగకుండా చర్యకు చేపడుతున్నామన్నారు.కౌంటింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, మెదక్ డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాధ కిషన్,తహాశీల్దార్లు,మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

### సబిత విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో దివ్య విద్యార్థుల మధ్యలో తన పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న మోక్ష





**అందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 12( రిపబ్లిక్ న్యూస్)**
సంగారెడ్డి సంగారెడ్డి పట్టణంలో సబిత విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో మోక్ష తన పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ సమాజంలో అందర్నీ ఒకే తాటిపై చూడాల్సిన సందర్భంలో అవిటివారిని గుడ్డి చెవిటి కుంటి లాంటి అంగవైకల్యం చెందినటువంటి విద్యార్థిని విద్యార్థులను కూడా దేశంలో ఎంతో ఉన్నతమైన స్థానానికి మన ఎదుగుదలకు కృషి చేస్తున్నటువంటి పాఠశాల సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు వారికి పాఠశాల సిబ్బందితో మేము అవిటి అనే విషయాన్ని మర్చిపోఏ రీతిలో పుట్టినరోజు వేడుకలను వారి మనసులో సంతోషాన్ని కలగజేసే కేక్ కట్ చేసి పాఠశాలలో ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు కేకు అలాగే అరటిపండు స్వీట్ తో కూడిన ప్రత్యేకంగా తయారుచేసి కుటుంబ సభ్యులతో కలిసి ఆశ్రమ పాఠశాలలో ఉన్న విద్యార్థి విద్యార్థులకు అందజేసి పాఠశాల సిబ్బంది కి అందజేశా ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది వారిని అభినందిస్తూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మా ఆశ్రమానికి వచ్చి మా పిల్లల్ని సంతోషపరిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మోక్ష కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పణ

### దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి





**నంద్యాల బ్యూరో ఫిబ్రవరి 12( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో గురువారం సాయంత్రం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను ఘనంగా సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీశైలం క్షేత్రం దేశవ్యాప్తంగా విశిష్ట స్థానం కలిగిన శైవక్షేత్రమని, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ చేయడం ఆనందంగా ఉందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడిఉందనితెలిపారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం, దేవస్థానం సమన్వయంతో చర్యలు కొనసాగిస్తున్నట్లు కలెక్టర్ మంత్రికి వివరించారు. ఆలయ ఏర్పాట్లు, భక్తులకు అందిస్తున్న సదుపాయాలపై మంత్రికి వివరాలు అందజేశారు.కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



శిధిలావస్థకు చేరిన పాత పాఠశాల భవనం, తరగతి గదులు

# సమస్యల వలయంలో

# పసురుపాడు ఎంపిపి పాఠశాల

పురాతన పాఠశాల భవనం వల్ల విద్యార్థులకు పెనుముప్పు

భవనాన్ని కూల్చివేస్తే విద్యార్థులకు ప్రాణ హాని తప్పుతుంది

ఆటలకు విశాలమైన మైదాన ప్రాంతం కుడా దక్కుతుంది

పాడు పడిన బావి మరింత ప్రమాదకరం

సమస్యను మంత్రి నారా లోకేష్ వద్దకు తీసుకువెళ్లిన ఫలితం లేదు -ఎంపిపి పాఠశాల హెచ్.ఎం.సుగుణ

డిఈఓ సార్, ఎంఈఓ సార్ మా ప్రాణాలను, మా భవిష్యత్తును కాపాడండి- ఎంపిపి పాఠశాల విద్యార్థులు




**నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 12, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా పరిధిలోని గోస్పాడు మండలం పసురుపాడు గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల పురాతన భవనం విద్యార్థుల ప్రాణాలకు హానిగా మారింది. ఒవటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు క్రొత్త భవనాలు నిర్మించారు. కానీ క్రొత్త భవనాల మధ్యలో పురాతన పాఠశాల భవనం ఉంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల క్రొత్త భవనాల్లోకి వెళ్లాంటే పురాతన భవనాన్ని దాటుకొని వెళ్లాల్సిందే. విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని తల్లిదండ్రులు, ఉపాధ్యయులు బిక్కుబిక్కుమంటూ భయందోళనలో ఉన్నారు. భవనాన్ని కూల్చివేస్తే విద్యార్థులకు ప్రాణ హాని తప్పుతుంది. విద్యార్థులకు ఆటలకు ఆడుకోవడానికి విశాలమైన మైదాన ప్రాంతం కుడా దక్కుతుంది.

### భవనాన్ని కూల్చివేస్తే విద్యార్థులకు ప్రాణ హాని తప్పుతుంది

విద్యార్థులు తరగతుల విరామ సమయంలో అటుఇటు తిరుగుతూ ఆడుకుంటూ ఉంటారు. భవనం పెచ్చులు ఉండి ఎవరిపైనా పడతాయో తెలిదు. ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్న పిల్లలకు ఎద్దైనా ప్రమాదం జరిగేతే తల్లిదండ్రులు ఎంతో ఆవేదన చెందుతారు. ప్రైవేటు పాఠశాలలో పిల్లలను చదివిచే ఆర్థిక స్తోమతలేక ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. కానీ కొన్ని కొన్ని పాఠశాలలు పిల్లల ప్రాణాలకు పెపుముప్పుల మారుతున్నారు. భవనం పడిపోతుందని ప్రధానోపాధ్యయురాలు ఎంతో మంది అధికారులకు, రాజకీయ నాయకులకు వినతులు పెట్టిన కుడా నిమ్మకునీరెత్తినట్లు వారు వ్యవహరిస్తున్నారు.

### పాడు పడిన బావి మరింత ప్రమాదకరం



పాడు పడిన పురాతన బావి

పాఠశాల ఆవరణంలో పాతపడిన బావి ఉంది. తెలియని చిన్న పిల్లలు ఎవరైనా అనుకోండా అందులో పడే అవకాశం ఉంది. ఎందుకు ఉపయోగపడని బావి పాఠశాల ప్రాంతంలో ఉన్న కుడా ఏ అధికారి పట్టించుకోకుండా దానిని పూడ్చివేయకుండా ఎందుకు అంత నిర్లక్ష్యంగా ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక పాఠశాల వెనుక భాగంలో ప్రహారి గోడలు లేక చుట్టు ఉన్న కంపచెట్లు, చెత్తచెదారం వల్ల పాములు, క్రిమికీటకాలు వస్తున్నాయని వాటి వల్ల విద్యార్థులకు ఏమైనా జరిగితే వారి తల్లిదండ్రులకు ఎవరు సమాధానం చెబుతారని ప్రధానోపాధ్యాయులు,



పసురుపాడు ఎంపిపి పాఠశాల



పసురుపాడు ఎంపిపి పాఠశాల విద్యార్థులు

### సమస్యను మంత్రి నారా లోకేష్ వద్దకు తీసుకువెళ్లిన ఫలితం లేదు -ఎంపిపి పాఠశాల హెచ్.ఎం.బి.సుగుణ



గతంలో ఎన్నొసార్లు ఉన్నతాధికారుల వద్దకు సమస్యను తీసుకువెళ్లాను. అయిన కుడా ఈ సమస్య ఇంతవరకు పరిష్కారం కాలేదు. ఆఖరికి మంత్రి నారా లోకేష్‌కి కుడా వినతి పత్రం అందజేయడం జరిగింది. కానీ ఫలితం లేదు. విద్యార్థులు ఈ భవనం దాటుకొని అటు ఇటు తిరుగుతుంటారు. ఎప్పుడు ఎవరికి ఏ ప్రమాదం జరుతుందో అని భయంగా ఉంటుంది. నేటి బాలలే రేపటి పౌరులు అంటారు. కానీ పౌరులు కాకముందే ఏ ప్రమాదం జరిగి ఎవరికి ఎమవుతుందో అని ఆవేదనగా ఉంటుంది. ఇక్కడ ఈ పాత భవనం ఒకటే సమస్య కాదు. పాఠశాల చుట్టుప్రక్కల పరిశరాలు కుడా కంపచెట్లు, చెత్తచెదారాలు, పాడు పడిన బావి, పాములు, క్రీమికీటకాలు ఏ సమయంలో దేనివలన ఏ ప్రమాదాలు జరుగుతాయో!. కావున సంబంధిత ఉన్నతాధికారులు, ప్రభత్వం మా పాఠశాల సమస్యలను త్వరగా పరిష్కారించాలని కోరుతున్నాను.

### డిఈఓ సార్, ఎంఈఓ సార్ మా ప్రాణాలను, మా భవిష్యత్తును కాపాడండి

-ఎంపిపి పాఠశాల విద్యార్థులు

డిఈఓ సార్, ఎంఈఓ సార్ మా సమస్యలను పరిష్కారించండి. పాత పాఠశాల భవనం వల్ల మా ప్రాణాలకు హాని కలుగుతుంది. ఈ పాత భవనాన్ని కూల్చివేస్తే మాకు ఆడుకోవడానికి విశాలమైన మైదాన ప్రాంతం ఉంటుంది. భవనం పెచ్చులు కుడా ఊడిపోతున్నాయి. రానున్న వర్షకాలం చిన్న పిల్లలమైనా మాకు ఏమైనా ప్రమాదం జరిగితే మాకు సైరైనా భవిష్యత్తు కుడా ఉండదు. డిఈఓ సార్, ఎంఈఓ సార్ దయచేసి సమస్యలను పరిష్కరించి మా ప్రాణాలను, మా భవిష్యత్తును కాపాడండి.

# నంద్యాల జిల్లాలో రంజాన్ ఉపవాస కాలెండర్ ఆవిష్కరణ

**నంద్యాల ఫిబ్రవరి 12 (రిపబ్లిక్ న్యూస్):** ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా, నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాష సిద్ధికి ఆధ్వర్యంలో 'రంజాన్ ఉపవాసాల టైం టేబుల్ (క్యాలెండరు)' ను గురువారం ఆవిష్కరించారు.పవిత్ర రంజాన్ నెలలో ఉపవాస దీక్షలు (రోజా) పాటించే భక్తులకు సెహ్రీ మరియు ఇఫ్తార్ సమయాల పట్ల స్పష్టతనిచ్చేందుకు ఈ క్యాలెండర్‌ను రూపొందించినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. జిల్లాలోని భౌగోళిక పరిస్థితులను బట్టి ఖచ్చితమైన సెహ్రీ ముగింపు మరియు ఇఫ్తార్ ప్రారంభ సమయాలను ఇందులో పొందుపరిచారు.పవిత్రత: రంజాన్ మాసం కేవలం ఉపవాసానికే పరిమితం కాకుండా, ప్రార్థనలు, దానధర్మాలు మరియు క్రమశిక్షణతో కూడిన జీవనానికి నిదర్శనమని ఇమాములు పేర్కొన్నారు.పుణ్యఫలం: ఈ నెలలో చేసే ప్రతి మంచి పనికి అల్లాహ్ డెబ్బై రెట్లు అధిక పుణ్యఫలాన్ని ప్రసాదిస్తారని, పేదలకు సహాయం చేస్తూ భక్తిశ్రద్ధలతో గడపాలని వారు పిలుపునిచ్చారు."ముస్లిం సోదరులందరూ ఈ కాలెండర్ ఆధారంగా సమయపాలన పాటిస్తూ,



పవిత్ర రంజాన్ మాసం యొక్క పూర్తి పుణ్యఫలాన్ని పొందాలని కోరుకుంటున్నాము."ఈ కార్యక్రమంలో జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు,అంజాద్ బాషా సిద్ధికి హాఫిజ్ అబ్దుల్ సలాం హాఫిజ్ ఇంతియాజ్ మౌలానా అబ్దుల్ రౌఫ్ మౌలానా అబ్దుల్ కలాం మౌలానా అబ్దుల్లా మన్సూర్ ఖాజా హుస్సేన్ రజాక్ అబ్దుల్ రహమాన్ అబ్దుల్ మజీద్ షాకీర్ ఖాజా మరియు పలువురు మత పెద్దలు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మసీదుల ద్వారా ఈ క్యాలెండర్లను భక్తులకు పంపిణీ చేయనున్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ సమయపాలన టైం టేబుల్ క్యాలెండర్ పంపిణీకి చేయూతనిందిస్తున్న నంద్యాల అంజన సంస్థ అధ్యక్షులు ఎన్ ఎం డి ఖుదుస్ కు ఇమాముల సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు

## రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాల సమర్పణ

### దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**నంద్యాల బ్యూరో ఫిబ్రవరి 12( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో గురువారం సాయంత్రం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను ఘనంగా సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీశైలం క్షేత్రం దేశవ్యాప్తంగా విశిష్ట స్థానం కలిగిన శైవక్షేత్రమని, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ చేయడం ఆనందంగా ఉందన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడిఉందనితెలిపారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం, దేవస్థానం సమన్వయంతో చర్యలు కొనసాగిస్తున్నట్లు కలెక్టర్ మంత్రికి వివరించారు. ఆలయ ఏర్పాట్లు, భక్తులకు అందిస్తున్న సదుపాయాలపై మంత్రికి వివరాలు అందజేశారు.కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

# ఎలుగుబంటి దాడిలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి,

## భయబ్రాంతులకు గురవుతున్న అటవీ శివారు గ్రామాల రైతులు గ్రామస్తులు.

**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 12 రిపబ్లిక్ న్యూస్.** ఓబులవారిపల్లి మండలంలో వైకోట అటవీశి వారు ప్రాంతాలలో వరుస ఎలుగుబంటి దాడులలో ఇద్దరు రైతులు గాయపడ్డారు, బాలెడ్డి పల్లి గ్రామానికి చెందిన అమర్నాథ్ రెడ్డి తీవ్ర గాయాలు పాలు కాగా,బాలెడ్డిపల్లి ఎస్టీ కాలనీకి చెందిన బీగల రవికుమార్ పాక్షిక గాయాలతో బయట పడ్డాడు, వివరాల్లోకి వెళితే మొదటగా బుధవారం కుమార్ పై ఎలుగుబంటి దాడి చేయడంతో అక్కడ ఉన్న రైతులు ఎలుగుబంటుపై దాడి చేసి గాయపరచగా పగబట్టిన ఎలుగుబంట్లు అక్కడే మాటు వేసి బాలిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అమర్నాథ్ రెడ్డి తోటలోకి ఉదయం 6 గంటల సమయంలో గురువారం బహిర్ భూమికి వెళ్లడంతో రెండు ఎలుగుబంట్లు కక్షగట్టి విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు స్థానికులు బంధువులు తెలిపారు, హుటాహుటిన రైల్వేకోడూరు ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించుకుని అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు,విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు వెంటనే పంటపొలాలకు వెళ్లి ఎలుగుబంట్లు జాడ పరిశీలించారు, అవి గ్రామాలలోకి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు అటవీ శాఖ అధికారులను కోరారు, అటవీ శాఖ అధికారులు స్పందించి అన్ని విధాల చర్యలు తీసుకుంటామన్నారు. ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు గురువారం సంఘటన స్థలాన్ని తన సిబ్బందితో కలిసి పరిశీలించారు అనంతరం గ్రామాలలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అడవి



జంతువులు సంచారం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వ్యవసాయ పొలాలలోనికి వెళ్లే సమయంలో గ్రూపులుగా వెళ్లాలని గ్రామస్తులకు హెచ్చరిక చేశారు, ఈ నేపథ్యంలో బాలెడ్డిపల్లి, వై కోటర, బాలెడ్డిపల్లి ఎస్టీ కాలనీ పరిసర గ్రామాలలో అడవి మృగాలు సంచారం ఉన్నందున గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని ఊరురా దండోరా వేయించారు.



# బానిసలుగా మార్చే లేబర్ కోడ్లు రద్దు చేయండి

## సిఐటియు డిమాండ్,- రైల్వే కోడూరులో భారీ ర్యాలీ.




**ఓబులవారిపల్లి ఫిబ్రవరి 12 రిపబ్లిక్ న్యూస్.** మండల కేంద్రం రైల్వే కోడూరులో గురువారం జాతీయ కార్మిక సంఘాల, సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా, సిఐటియు ఆధ్వర్యంలో, తాసిల్దార్ కార్యాలయం నుండి, టోల్గేట్ మీదుగా, పాత బస్టాండ్ వరకు, భారీ సంఖ్యలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, హేమలత , అన్నమయ్య జిల్లా, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఏపీ అంగన్వాడీ యూనియన్ సిఐటియు అనుబంధం, జిల్లా అధ్యక్షురాలు, ఎస్ శ్రీలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,పంది కాళ్ళ మణి, కార్మికులను దేశించి మాట్లాడుతూ, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలని, కేంద్రంలోని బిజెపి, ప్రభుత్వం ప్రధాని మోడీ, బీహార్ ఎన్నికల్లో తర్వాత, 29 చట్టాలను, రద్దుచేసి, నాలుగు లేబర్ కోడులు, దుర్మార్గంగా తెచ్చారన్నారు.ఇవి కార్మికులను బానిసలుగా మారుస్తాయి అన్నారు.కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కేవలం కార్మిక వ్యతిరేకమైనవి మాత్రమే కావని, కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చేవి అని విమర్శించారు. ఇపిఎఫ్, ఇఎస్ఐ, పెన్షన్, గ్రాడ్యుటీ,వంటి సామాజిక భద్రతా పథకాలను కేంద్రం బలహీన పర్చడం ద్వారా పదవీ విరమణ చేసిన, అనారోగ్య కార్మికులు తమను తాము రక్షించుకోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు . త్యాగాలతో కార్మికుల పోరాడి, సాధించిన ఎనిమిది గంటల పని 12 గంటలకు పెంచడం, కార్మికులను దోపిడీ చేయడం అన్నారు. కనీస వేతనాలు పెరగకపోగా,పని గంటల పెంపు వల్ల, జీతాలు తగ్గిపోతాయన్నారు.ఇది అంతర్జాతీయ కార్మిక ప్రమాణాలను ఉల్లంఘించడమేనని విమర్శించారు. పని గంటల పెంపు కార్మికుల ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందని, ఈ కార్యక్రమంలో, భారీ సంఖ్యలో నియోజకవర్గంలోని అంగనవాడి సెంటర్లు బందు చేశారు. ఎన్జీవో సంఘ నాయకులు, తాలూకా ప్రెసిడెంట్, పి ఓబులేష్, నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఆనిమేటర్స్, విద్యుత్తు, అవుట్ సోర్స్, రెగ్యులర్, వీఆర్ఏలు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో యూనియన్, ఫీల్డ్ అసిస్టెంట్ లో, పాల్గొన్నారు. సిపిఎం, మండల నాయకులు లింగాల యానాదయ్య. సిఐటియు కోడూరు మండల కార్యదర్శి, పి జాన్ ప్రసాద్, ఓబులవారిపల్లె, సిఐటియు మండల కన్వీనర్, నాగిపోగు పెంచలయ్య, చిట్వేల్, మండల కన్వీనర్, వై సుజాత, పుల్లంపేట, మండల కన్వీనర్, రోజా, అంగనవాడి,కోడూరు ప్రాజెక్టు అధ్యక్షురాలు, రమాదేవి, పద్మ, శిరీష, దుర్గా, వెన్నెల, కుమారి, ఈశ్వరమ్మ, సుజాత, నిర్మల,మైథిలి, చెంచులక్ష్మి, శాంతి, లీలావతి, కౌసల్య. మనేమ్మ, బిబి, వాణి, అన్నపూర్ణ, వసంత, చంద్రకళ, దేవి, వివోఏ, ఆనిమేటర్స్ యూనియన్ నాయకులు, నగరపాటి, ఆనందు, పివి రమణ, సునీత,అమరావతి, రోజా, మౌనిక,రంగారెడ్డి, ప్రసన్న, యునైటెడ్ఎలక్ట్రిసిటీ రెగ్యులర్ కాంట్రాక్ట్ యూనియన్ నాయకులు, సుబ్రమణ్యం, రమేష్, వెంకటరమణ, నారాయణ,రాజు, కుమార్, శివారెడ్డి, అంకయ్య, వీఆర్ఏ, సంఘం జిల్లా కార్యదర్శి కొరముట్ల సుధాకర్, జిల్లా అధ్యక్షులు, మోడీ ప్రసాద్, తిరుపాల్,బాల, నాగరాజు, పద్మాకర్, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు, బండారు. రాజశేఖర్, కేశవులు, ఆటో యూనియన్ నాయకులు, మల్లీ, బాబు, మురళి , కెవిపిఎస్, జిల్లా కన్వీనర్, ఓబిలి పెంచలయ్య.రైతు సంఘం నాయకులు,హరి, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు, నరసింహులు,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్.లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

## మంగంపేట మైన్స్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్.







**ఓబులవారిపల్లె ఫిబ్రవరి 12: రిపబ్లిక్ న్యూస్.** జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశ్రామిక కార్యకలాపాల పురోగతిని పరిశీలించేందుకు ఆర్డీఓ రామ్మోహన్ తో కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ గురువారం రైల్వే కోడూరు, ఓబులవారిపల్లి, పుల్లపేట మండలాలలో సుడిగాలి పర్యటన చేశారు, ఓబులవారిపల్లె మండలం పరిధిలోని మంగంపేట మైన్స్ ను సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏపీఎండీసీ (ఆ్రూవీణజ) నిర్వహిస్తున్న గనుల కార్యకలాపాలపై చీఫ్ ప్రాజెక్టు అధికారి శ్రీ గోపినాథ్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గనుల నిర్వహణ, ఉత్పత్తి, భద్రతా చర్యలు, పర్యావరణ పరిరక్షణ, స్థానిక ప్రజలకు కలిగే ప్రయోజనాలు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు ఆర్ఆర్ 5 పునరావాస ప్రాంతాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు,

అనంతరం భూసేకరణ ప్రక్రియ పురోగతిపై సంబంధిత అధికారులతో చర్చించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, చట్టబద్ధంగా ప్రక్రియలను పూర్తి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో రెవెన్యూ శాఖ, భూగర్భ శాఖ, పంచాయతీరాజ్, ఆర్ & బి (రోడ్లు & భవనాలు), విద్యుత్ శాఖ, దేవాదాయ శాఖ తదితర విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయంపై చర్చించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, విద్యుత్ సరఫరా, ప్రజా సౌకర్యాలు, ఆలయ పరిపాలనకు సంబంధించిన అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైల్వే కోడూరు మండలం సెట్టిగుంట ప్రాంతంలో జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు ఈ నేపథ్యంలో

కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులు ప్రజలకు ప్రయోజనం చేకూరేలా సమయపాలనతో పూర్తి చేయాలని, శాఖల మధ్య సమన్వయం పెంచాలని పేర్కొన్నారు. గనుల కార్యకలాపాలు పర్యావరణ ప్రమాణాలను పాటిస్తూ, స్థానిక ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కొనసాగించాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమం లో జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి బాలాజీ నాయక్, ఓబులవారిపల్లి తాసిల్దార్ యామిని, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి , ఓబులవారిపల్లి మండల అభివృద్ధి అధికారి విజయ రావు ఆయన సిబ్బంది సచివాలయం సెక్రటరీ బాలసుబ్రమణ్యం,పంచాయతీరాజ్ డి ఇ బాల నరసింహులు , ఆర్ & బి (రోడ్లు & భవనాలు), విద్యుత్ శాఖ, దేవాదాయ శాఖ,సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం పుల్లంపేట మండలం లోని తాసిల్దార్ కార్యాలయాన్ని, ప్రభుత్వ బాలుర వసతి గృహతి తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు కాపర్ల చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్ని కలిసి బ్రిటిష్ కాలం నుంచి మండల కేంద్రమైన పొలంపేటలో ప్రభుత్వ సబ్ రిజిస్టర్ కార్యాలయం ఉన్నదని, ఈ కార్యాలయం శిధిలావస్థ దశకు చేరుకోగా ఈ కార్యాలయాన్ని అద్దె భవనంలో కొనసాగించడం జరుగుతున్నది ఈ నేపథ్యంలో ప్రభుత్వ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి నిధులు మంజూరు చేయించి పాత భవనం స్థానంలో నూతన భవనం నిర్మించాలని ఆయన కలెక్టర్ కు వినతి పత్రం ద్వారా తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పుల్లారెడ్డి ఆయన సిబ్బంది వల్ల పేట మండల అభివృద్ధి అధికారి సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# క్రమశిక్షణతో కూడిన విద్య సంఘంలో రాణిస్తుంది



**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 12 రిపబ్లిక్ న్యూస్**

క్రమశిక్షణతో కూడిన విద్య సంఘంలో రాణిస్తుందని చౌడేపల్లి మాజీ సర్పంచ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలదాత గాజుల పద్మావతమ్మ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ కళాశాలలో వార్షికోత్సవము ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గాజుల పద్మావతమ్మ ప్రసంగిస్తూ చిన్నతనం నుంచి క్రమశిక్షణ అలవర్చుకున్నప్పుడే అనుకున్నది సాధిస్తారు అన్నారు. నిరుపేద మధ్యతరగతి కుటుంబానేమధ్యంలో పెరుగుతున్న విద్యార్థులు చదువును ఆయుధంగా చేసుకుని చక్కగా రాణించాలన్నారు. చదువుతూనే కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు చెడు మార్గంలో వెళ్లకుండా సమాజానికి మేలు చేకూర్చే విధంగా నడుచుకోవాలన్నారు. అనంతరం స్థలదాత గాజుల పద్మావతమ్మను ఆధ్యాపక బృందం విద్యార్థులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయప్రకాష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థి సహకారంతో స్టడీ మెటీరియల్ పంపిణీ



**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 12 రిపబ్లిక్ న్యూస్**

మండలంలోని శెట్టిపేట పంచాయితీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేకల చిన్నేపల్లి పదవ తరగతి విద్యార్థులకు, రాష్ట్ర నిష్ణాతులచే పదవ తరగతి విద్యార్థుల కోసం తయారు చేయబడిన స్టడీ మెటీరియల్ ను పాఠశాల పూర్వ విద్యార్థి బి సుబ్రహ్మణ్యం ఆర్థిక సహాయంతో ఎస్ టి యు చౌడేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యంను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎస్టియు శాఖ తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లింగమూర్తి యాదవ్ ,ఉపాధ్యక్షులు మోహన్, రాష్ట్ర కౌన్సిలర్ రామకృష్ణ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగినది.

# ఆడపడుచులకు అండగా..

# బ్రాండెడ్ నారాయణ




**మనకు జన్మనిచ్చినది కూడా ఒక మహిళే..కదా -బ్రాండెడ్ నారాయణ సూచన**

**ఆడపడుచులను గౌరవించండి -వారిని చులకనగా చూడకండి -ఎదిగే మహిళలను ప్రోత్సహించండి**

**ఇద్దరు మహిళా యూట్యూబర్ లకు ఘనంగా సన్మానం**



**అనంతపురం ప్రతినిధి, ఫిబ్రవరి 12,(రిపబ్లిక్ న్యూస్):** ప్రతి ఒక్కరికి అమ్మ ప్రత్యక్ష దైవం. అది మనమిచ్చే మాతృత్వానికి గొప్ప వరం అని, ఆడపడుచులకు అండగా ఉంటానని... బ్రాండెడ్ నారాయణ పేర్కొన్నారు. గురువారం ఉదయం 10: 34 గంటలకు బ్రాండెడ్ నారాయణ భార్య శ్రీ లక్ష్మీ శారీ సెంటర్ అధినేత లక్ష్మీదేవి తో కలిసి చిన్నారి, భవాని ఇద్దరు మహిళా యూట్యూబర్లకు ప్రత్యేకంగా శాలువాలు కప్పి, చీరలు అందజేసి పూలు పళ్ళు ఇచ్చి సన్మానించారు.

### ప్రతి మహిళలో కూడా ఏదో ఒక కల ఉంటుంది

ఈ సందర్భంగా బ్రాండెడ్ నారాయణ మాట్లాడుతూ యూట్యూబర్ చిన్నారి కి లక్ష యాభై వేలకు పైగా ఫాలోవర్లు, భవాని యూట్యూబర్ కు లక్ష డెబ్బై వేలకు పైగా ఫాలోవర్లు అయిన సందర్భంగా ఆ ఇద్దరూ మహిళా యూట్యూబర్ లను ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రతి మహిళలో కూడా ఏదో ఒక కల ఉంటుందని ఆ కలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. ఈ ఇద్దరి మహిళలు సోషల్ మీడియా వేదికగా ఇన్ స్టా లో రీల్స్ చేస్తున్నందున వారిని సన్మానించామన్నారు. ఈ సన్మానాన్ని స్వీకరించిన చిన్నారి, భవాని ఇద్దరు మహిళా యూట్యూబర్లు సంతోషం వ్యక్తపరిచారు.

### యూట్యూబర్ గా మొదటి ప్రస్తావనం

ఈ సందర్భంగా యూట్యూబర్లు చిన్నారి, భవాని మాట్లాడారు... బ్రాండెడ్ నారాయణ చేతులు మీదుగా మాకు సన్మానం జరగడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. మా ఇద్దరి మహిళా యూట్యూబర్ లను ఇన్ స్టా వేదికగా ప్రోత్సహించి మమ్మల్ని ముందుకు నడిపించినందుకు బ్రాండెడ్ నారాయణ అన్నకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.శ్రీ లక్ష్మీ శారీ సెంటర్ బ్రాండెడ్ నారాయణ అన్న వద్దకు వచ్చిన తర్వాత యూట్యూబర్ గా తన మొదటి ప్రస్థానం మొదలైందన్నారు. అందులో భాగంగా ఆరు నెలలుగా చిన్నారి, భవానీలు కలిసి బ్రాండెడ్ నారాయణ వద్దకు వచ్చి ఇన్ స్టా రీల్స్ చేయడం జరిగిందన్నారు.


### మహిళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా బ్రాండెడ్ నారాయణ

మహిళలకు ఎప్పుడు సపోర్టుగా నిలిచి, వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బ్రాండెడ్ నారాయణ వ్యక్తిత్వమని కొనియాడారు. ప్రత్యేకంగా ప్రజల ఆదరాభిమానాలు మాపై ఎల్లప్పుడూ ఉండాలని మాకు ఈ రీల్స్ ద్వారా మంచి గుర్తింపు ఉండాలని కోరుతున్నామన్నారు. బ్రాండెడ్ నారాయణ మాకు ఒక అన్నలా ఉండి మా ఇద్దరినీ ప్రోత్సహించి ముందుకు నడిపిస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మంచి మనసుతో మమ్మలను దీవించినందుకు గాను బ్రాండెడ్ నారాయణ ఆయన భార్య లక్ష్మీదేవి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతున్నామన్నారు.

### ఆడపడుచులను చులకనగా చూడొద్దు ప్రతి ఇంట్లో ఓ తల్లి ఉంటుంది -బ్రాండెడ్ నారాయణ



ఇన్ స్టా లో రీల్స్ చేసినందుకుగాను ఆడపడుచులను చులకనగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా ఆడపడుచులపై సోషల్ మీడియా మాధ్యమాలలో ఎక్కువగా బ్యాడ్ కామెంట్లు చేయవద్దని బ్రాండెడ్ నారాయణ విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంట్లో కూడా ఓ తల్లి ఉంటుందని, ఓ అక్కలా ఓ చెల్లెలా చూసి గర్వపడాలే కానీ రీల్స్ చూసి అసభ్యకర కామెంట్లు పోస్ట్ చేయవద్దని ఆయన సూచించారు. వారిలాగే కదా సోదరా.... ఆ ఆడపడుచుల.మీద అవహేళన ఏల .. అంటూ తీవ్రంగా విమర్శించారు. ఇన్ స్టా వేదికగా రీల్స్ చేస్తున్న ఆడపడుచులను చూసి ఆనంద పడండి అంతేకానీ,ఇన్ స్టా లో చూసిన రీల్స్ కు చెడు కామెంట్లు పోస్ట్ చేయకండి ప్రతి మహిళ ఒక తల్లి కదా అని అన్నారు. ఆడపడుచులను గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉందని, వారిని చులకనగా చూడొద్దని సూచించారు. ఎదిగే మహిళలను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.



యూట్యూబర్ చిన్నారికి లక్ష యాభై వేలకు పైగా ఫాలోవర్స్ అయిన సందర్భంగా సన్మానం



యూట్యూబ్ భవానికి లక్ష డెబ్బై వేలకు పైగా ఫాలోవర్స్ అయిన సందర్భంగా సన్మానం